The First Telugu Bi-weekly in Andhra Desa. The only Telugu Newspaper
for H. E. H. The Nizam's Dominions.

గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును

హైదరాబాదు దక్కన్

10304

Golconda Patrika. Hyderabad, Dn.

సంపుటము ౭ } శా. శ. ౧౮౫౪ అంగీరస నామ సం॥ వైశాఖ బ॥ ౬ బుధవారము 25-5-32 { సంచిక ౬

పండిత కేశవరావుగారు







౨౦ మే ౧౯ తేది శనివారము రాత్రి ౯ గంటలకు

పూనా నగరమందు కీర్తిశేషులైరి

సన్‌లైఫు అస్యూరెన్సు కంపెనీ ఆఫ్ కనడా

౧౯౩౧ సంవత్సర నివేదిక

అమలులోనుండు అస్యూరెన్సులు	...		రు ౮,౩౫,౯౧,౧౫,౪౫౦
చెల్లింపవలసిన క్రొత్త అస్యూరెన్సులు	...	...	,, ౧,౪౪,౬౪,౦౮,౮౦౭
మొత్తము రివిన్యూ	...	...	,, ౫౩,౬౦,౭౮,౯౮౩
మొత్తము వ్యయము	...	...	,, ౩౬,౭౪,౮౫,౪౭౮
పాలసీదార్లకు పేమెంట్లు, లాభములు (౧౯౩౧)	...	...	,, ౨౫,౦౯,౬౪,౯౪౫
ఈ అస్యూరెన్సు ప్రారంభించినది మొదలు పాలసీదార్లకు పేమెంట్లు, లాభములు			౧,౬౫,౪౭,౫౨,౬౦౬
అధికము, సంభావ్యత, రిజర్వ్	...	..	౫,[illegible],౩౬౭
మొత్తము అప్పులు	...	...	
(చెల్లించిన కాపిటల్ స్టాకుకలసి)	...	...	[illegible]౩౯,౧౧,౬౬౦
అస్సెట్సు (౩౧ డిసెంబరు ౧౯౩౧)	...	...	౧,౭౧,౬౭,౯౩,౦౨౭
ఫండ్సు		...	౧,౬౩,౩౭,౨౮,౪౪౨

సంవత్సర వ్యాపార ఫలితములు

......గడచిన సంవత్సరములో బాగుగా జరిగెనని చెప్పుటకు మీరు సమ్మతించెదరని తలచెదను.

"రు ౧,౪౪,౬౪,౦౮,౮౦౭ ల క్రొత్త అస్యూరెన్సులు, అమలులోనుండు మొత్తము రు ౮,౩౫,౯౧,౧౫,౪౫౦ లు యీ సంఖ్యల నెక్కువగా నొక్కిచెప్ప వలసిన యగత్యములేదు."

"మాకవీన వ్యాపారవ్యాప్తి మిగుల శ్రద్ధ దాయకమైనది. కనడా రు ౨౭,౫౧,౩౭,౪౮౧ లు, యునైటెడ్ స్టేట్సు రు ౭౯,౯౭,౧౪,౩౭౯ లు, గ్రేట్బ్రిటను, రు ౧౪,౧౫,౬౧,౦౩౮ లు, ప్రపంచములోని మిగత దేశముల లో రు ౨౯,౦౪,౯౫,౯౫౯ లు జమచేసెను.

"మాకు మరణములలో చాల అనుభవము కలదుగాని పోయిన సంవత్సరముకంటె యీ సంవత్సరములాభ దాయకముగ నున్నది. ౧౯౩౦ సం॥ లో ౧౦౦ కి ౭౭.౬ క్లెయిము లుండెను. ఈ సంవత్సరము ౧౦౦ కి ౫౦.౩ క్లెయిములు మాత్రమేగలవు."

"౧౮౭౧ సంవత్సరము అనగా మేము వ్యాపారమును ప్రారంభించినది లగాయతు లాభములక్రింద మేము చెల్లించిన మొత్తములు రు ౧,౬౫,౪౭,౫౨,౬౦౬ లు, గడచిన ఒక్క సంవత్సరములో మేము చెల్లించిన మొత్తములు రు ౨౫,౦౯,౬౪,౯౪౫ లు, ౧౯౨౨ సంవత్సరములోని మొత్తము అస్యూరెన్సులకంటె పై మొత్తము హెచ్చుగా యేర్పడినది. మా కంపెనీ చేయుచున్న ప్రజాసేవకు మేమెంతయు సంతసించుచున్నాము.

"గడచిన సంవత్సరములో లైఫు అస్యూరెన్సు యింతకుముందెన్నడును చూడనటువంటి పరీక్షావస్థ యందుండ వలసివచ్చెను. అసందిగ్ధ పరీక్షలో జయప్రదముగా నిలువగలిగెను. యూరపు ఖండమునందొక లైఫు అస్యూరెన్సు కంపెనీయైనను మూతపడకుండుట, వ్రాసి యుంచ దగిన విషయము. కనడా రాష్ట్రములో లైసెన్సుపొందిన యొక్క కంపెనీయైనను, ఆర్థికదుస్థితిలోను గాకుండుట ప్రశంసనీయమని సగర్వముతో చెప్పగలము."

"అప్పులపైన, కాపిటల్ స్టాకుపైన, అధికముగానుండు రు ౪,౪౭,౮౧,౨౩౩ లు గాక, లెక్కట్టులలోను, ఎస్టేట్ పెట్టుబడులలోను తక్కువలకు మాకు కంటింజెన్సీ రిజర్వు రు ౧,౩౦,౯౯,౧౮౪ లు గలదు. గడచిన సంవత్సరమువలెనే, యీ సంవత్సరముకూడా మారిజర్వులను, దృఢమైన ఆధారముచే అంచనా వేసితిమి. మాపెట్టుబడులు అమెరికా కరెన్సీలో చెల్లబడుట వలనను మా పెట్టుబడులన్నియు అమెరికా కరెన్సీలోనే యుండుట వలనను, అమెరికా ఫండులపైన ప్రిమియం తీసికొనక, అన్నియు సమముగా భావించుచున్నాము. ఇతర కరెన్సీలలో మాకు గుత్తగానుండు ప్రస్తుతమారకపు రేటు ప్రకారము అప్పులకూడా కావలసిన వాటికంటె యెక్కువగా చేర్చుకొను చున్నాము."

"యునైటెడ్ స్టేట్సులోకి, ఇన్సూరెన్సు కమీషనర్ల జాతీయ సంఘపద్ధతుల నవలంబించిన కంపెనీలవలెనే మా కంపెనీయొక్క స్టాకులయొక్క విలువను, ఇన్సూరెన్సు రాష్ట్రపు శాఖవారిచే నిర్ణయింపబడును.

"క్రొత్త పెట్టుబడులలో యెక్కువ గ్రేడ్ బాండుల పహాయ మొనరించితిమి వాటిమీదవచ్చు లాభములు ఆకర్షదాయకము."

"పాలసీదార్లకు లాభములు చెల్లించినవిగాని, నియమించినవిగాని, మొత్తము రు ౭,౧౬,౦౪,౪౫౧ లు లేక సంవత్సర మొత్తమాదాయములోని ప్రియము ౧౦౦ కి ౨౦ కంటె హెచ్చని చెప్పవచ్చును, పై సంఖ్యల వలన, యీ నివేదిక, చాలా బాగున్నది."

"జరుగనున్నదేమి? ఆర్థికదుస్థితి యెల్లకాల ముండునని యెవరు నమ్మరు? మార్పు యెప్పుడు కలుగునది ప్రస్తుతం చెప్పుటకు వీలుకాదుగాని, యీ ఖండములోగల, సామాన్య అనుకూలముల వలనను, ప్రజలయొక్క ధనములవలనను, వారియొక్క మేధాశక్తి వలనను, పాటుపడుట వలనను, వ్యాపారవృద్ధి గలుగక తప్పదు. మరలఉత్పత్తి దేశమునకు గలిగినపుడు, మాకంపెనీకంటె, యేకంపెనీ, లాభములను నెక్కువగా పంచి యివ్వజాలదు."

(సాంవత్సరిక సభలో అధ్యక్షుని ఉపన్యాసమునుండి పేర్కొనబడినవి.)

అరువదియొక పండ్లనుంచి జరుగుచున్నది.

సన్‌లైఫు అస్యూరెన్సు కంపెనీ ఆఫ్ కనడా

బొంబాయి దారుణ దురంతములు

మిల్లుపనివాండ్రుకూడ కలహమున జేరుట

దురంత వివరములు

	శని	ఆది	సోమ	మంగళ	బుధ	గురు	మొత్తము
హతులయినవారు	5	29	34	32	11	8	129
గాయపడినవారు	96	371	306	228	98	30	1129
పోలీసు కాల్పుల సంఖ్య	1	10	20	26	—	—	57
గృహదహన ప్రయత్నములు	—	16	40	24	7	—	87.

బొంబాయి అల్లరులు

మొత్తము ౧౪౦ మంది మృతి నొందుట

మహమ్మదీయులు ట్రాముబండ్లు నాపివేసి బండ్లలోని హిందువులను హింసించుట

బొంబాయి, మే ౨౦:—

అబ్దులు రహిమానుస్ట్రీటులో మహమ్మదీయులు హెచ్చుగా నున్నారు. ఆ వీథులవారు ట్రాముబండ్లను నిలిపివేసి ఆబండ్లలో నున్న హిందువులను కొట్టిరి. ఒకనిని కత్తితో పొడచిరి.

రెండు యిండ్లు తగులబడినవి.

దారిని బోవువారిని కొట్టిరి.

పోలీసువారు మావారిని అరెస్టుచేయుచున్నారు. ఇప్పటివరకు ౧౨౦౦ మందిని అరెస్టుచేసి వరాలీ ఛాల్సులో నుంచిరి. ౧౯౨౯ తో అల్లరులు జరిగినపుడు అరెస్టుచేయబడిన వారినిగూడ నచటనే యుంచిరి. ఈ ఏడు రోజులలోను మొత్తము ౧౪౦ మంది మృతినొందిరి. వీరిలో ౩౪మంది మహమ్మదీయులు ౧౩౪౦ మందికి గాయములు తగిలినవి. ఇపుడింకను సందుగొందులలో విడివిడి కొట్లాటలు జరుగుచునే యున్నవి. గాని గుంపులుగూడి కొట్టుకొనకుండ పోలీసువారును సైనికులును నిరోధించుచున్నారు.

నేడు ముగ్గురు చనిపోయిరి. ౪౦ మందికి గాయములు తగిలినవి. ఇదివరకు గాయములు తగిలినవారిలో ౧౨ మంది నేడు మృతినొందిరి.

సమాధాన సంఘము

నిన్నను సమాధాన సంఘమువారి సభ జరిగినది. అధికారపత్రములు లేని అంబ్యులెన్సుకారులను నిరోధింపవలెను. చాలమంది టీషాపులవారు అల్లరి గుంపులకు తావొసగుచున్నారు. గాన వాటిని మూసివేయవలెను. పోలీసు మిలిటరీ దళముల నింకను హెచ్చుగా పంపవలెను." అని పోలీసు కమీషనరుకు తెలియజేయునట్లు తీర్మానింపబడెను.

ఈ సంఘమునుండి షౌకతాలీగారు లేచిపోవుటనుగూర్చి సంఘమువారు గూడ నొక ప్రకటనను జేసిరి.

శాంతి ప్రయత్నము షౌకతాలీ గారు

'శాంతిని నెలకొల్పుటకు నేనుచేయుచున్నంత ప్రయత్నము మరెవ్వరును చేయలేదు'

అని మౌలానా షౌకతాలీగారు బల్లగ్రుద్ది చెప్పినమాటలు ఏలయోగాని కంచుకడ్డీ మ్రోగినట్లు ఖణేలుమనక డూడిదిండు ధ్వనించినట్లు దుబ్బుమనుచున్నది. ప్రజా నాయకులుగ నుండు భాగ్యము నింతయోయంతయో కాంచిన వీరిట్టి సంఘర్షణ సమయమునందిట్టి ప్రవృత్తిని గనబరచుట యెంతయు చింతాకరము. నేడు నాయకులాలోచించునది యశాంతి యెట్టుల నణగు ననునదియే యయియుండదగు గాని, యెవరివలన నియ్యది సమకూడెననుట కానేరదు. హిందువులు మహమ్మదీయులు నొకరి కుత్తుకల నొకరు కోయుటకు సంసిద్ధులయి యున్నారు. నాయకులును ప్రభుత్వమువారును సదీర్ఘములగునాలోచనలను చేయుచు నొకవంక నాయుధా రక్షకుల తోడను, వేరొకవంక స్వాగత సమితివారితోడను ప్రయత్నములను చేయుచున్నారు. గుండాలను దిగ్బంధనము చేయుటయు, నాగడముల నరికట్టుటయు, నార్తులకు శరణము నొసగుటయు ప్రముఖులందరికిని కర్తవ్యములయి యుండును. ఇంకను కల్లోలము తగ్గలేదు. అలజడి మిల్లులున్నచో టులకును ప్రాకెను. ఇంతవరకు దేశీయుల యను క్రోశములకు సానుభూతిని గడించిన హిందువులిప్పు డుద్రిక్త కార్యములకు బూనికొనిరి. సాయుధులును సైనికులును సంధ్యా శాసనములును ప్రయుక్తములయి యున్నవి. ఉభయ కక్షులవారును తమ యొనర్చిన దోసగులను విస్మరించి యితరుల దోషములకు వగచుచున్నారు. ఇంక నుద్రేకములు చల్లారలేదు. ఇట్టి యవసరమున నాయకు లవిమర్శించికొని షౌకతాలీవంటివారు నాంధ్వాస సంఘమునుండి లేచి హిందువులే మహమ్మదీయులను హింసించి వేధించుచున్నారు' అని పల్కినచో నీవాక్యముల వలన నెందరెందరు మహమ్మదీయు లుద్రేకమునకు బూనవచ్చునో యెట్టివి మానిన దురాగతముల కుద్యమింపవచ్చునో యనుచింత నాకు కలుగకుండుట వింతగా నున్నది. హిందువులయెడల గల వైషమ్యమును వర్గించుట కిది యెంతవర కుపకరించునో బుద్ధిగలవారందరును గ్రహింపగలుగుదురు అందరిని మించిపోయినట్లు శాంతి ప్రయత్నముల నెరపువా రీతరుణమున నుగ్గడించిన పల్కులేనా యియ్యవి? ఖిలాఫతు వాలంటీరులనుపేరున గొందరు గుండాలే గావచ్చును. దురాచారములకు బూనరనుటయం దసత్యము లేదు. సుప్రసిద్ధ వార్తాపత్రికా ప్రతినిధి యుచ్చరించిన పల్కులును, యూరోపియను సార్జెంటు చెప్పిన మాటలును సర్ పురుషోత్తమదాసు ఠాకూర్‌దాసు గారు గవర్నరుగారితో పల్కిన వాక్యములును నిందలిసత్యమును ఋజువుచేయుచున్నవి. వీరు వాలంటీరులు కాకపోవచ్చును. వాలంటీరు లయియుండియు మతావేశమున తమవిధిని విస్మరించి యుండవచ్చును. 'ప్రమాదోధీమతామపి'యని యుండగా నీవాలంటీరుల లెక్కయెంత' మొదటి మూడు నాలుగు దినములలోను హిందువు లుభయవిహ్వాలులయి మిక్కిలి యావేదనను బొందిరనుటకు నిదర్శనము లనేకములున్నవి. ట్రాముల నాపియుండలి మహమ్మదీయులను దిగిపోనిచ్చి మిగిలిన హిందువులను హింసించుట యబద్ధము కానేరదు. ఉద్రేకమట్టిది. ఒకరి ననవలసినది కాదు. హిందువులయినను మహమ్మదీయు లయినను నుద్రేకమున నట్లు లొనరింతురనుట సామాన్యమానవధర్మము. కాని యిట్టియెడల నిట్టి యుపన్యాసములు నష్టప్రతిపాదకములే యగునుగాని శ్రేయస్కరములు కానేరవు.

(సమ దర్శిని)

అబద్ధపు సాక్ష్యము యిచ్చిరని హెడ్డు కనిస్టేబులుమీద కేసు

రాజమండ్రి, మే ౧౯:

డాక్టరు బ్రహ్మజోస్యుల సుబ్రహ్మణ్యం నాళం చినభీమరాజుగార్లపైన రాజమండ్రి పోలీసువారు రాజమండ్రి జాయింటు మేజస్ట్రేటు కోరులో ఇండియను పీనలుకోడ్డు క్రిమినలు లాఅమెండుమెంటు అక్టు ౧౮౨౩ సం॥ పు ౪ వ ఆర్డినెన్సు క్రింద తెచ్చిన కేసు జాయింటు మేజస్ట్రేటుగారగు శ్రీ. వి. బాలకృష్ణ అయ్యరుగారు ఎమ్ ఏ. ఐ. సి. ఎస్ కొట్టివేసిన సంగతి ఎల్లరకు విశదమే. ఆ కేసులో రాజమండ్రి హెడ్డుకానిస్టేబులు అప్పల స్వామిగారు సాక్ష్యమిచ్చిరి. వీరి సాక్ష్యము అబద్ధపు సాక్ష్యమనియు వీరి సాక్ష్యములో పలు తావుల పరస్పర విరోధములగు భాగములున్నవనియు ఈ సాక్షిబుద్ధిపూర్వకముగా అబద్ధపు సాక్ష్యము చెప్పెననియు అందువల్ల ఇండియను పీనలుకోడ్డుయొక్క ౧౯౧౩ వ శెక్షను ప్రకారము నేరముచేసెననియు కావున అప్పల స్వామిగారిమీద క్రిమినలు ప్రొసీజరు కోడ్డుయొక్క ౧౯౪ ౪౭౪ శెక్షనుల ప్రకారము చర్యజరిపి ఆయనమీద కేసు దాఖలు చేయవలసినదని కోరుచు డాక్టరు సుబ్రహ్మణ్యం నాళం చినభీమరాజుగార్ల తరఫున ఈ నెల ౧౦ వ తేదీకి పిటీషను దాఖలాయెనది. ఈనెల ౧౭ వ తేదీకి పిటిషను వాయిదా వేయబడెను. ౧౭ వ తేదీనుండి అప్పలస్వామిగారి స్టేటుమెంటుకొరకు ఈ నెల ౩౦—న తేదీకి వాయిదా వేయబడెను.

విన్నారా?

జల్సాలు

అంజుమనె ఇత్తెహాదు ల్ముసల్మీన్ తరఫు నుండి మసీదుల్లో జల్సాలు మొదలైనవి. ఈఅంజుమన్ రాజకీయ సంస్థయని మొన్న ఒకదినం వారు హిందువులకు జవాబుఅని వ్రాసిన గ్రంథమువలన తెలుస్తున్నది. కావున వీరిఅంజుమన్‌కు మసీదులకు సంబంధమేమున్నది. వీరి సభాచర్యలు పోలీసువారు గమనించ వలసింది. ఒకవేళ మసీదు జల్సాలలో రాజకీయాలే ఉన్నట్లైన ఇకముందు హిందువులుకూడ తమ దేవళాలల్లో భజనలు, హరికథలు, అని పేరుబెట్టి సభలు చేయ నచ్చుకదా! మసీదులో వాజ్ అవుతుంది అని వ్రాయలేదు. జల్సే ఆమ్ అవుతుంది అన్నారు. జల్సేఆమ్ కొఱకే గవర్నమెంటు అనుమతి నెట్టింది. ఇదినవ్వాసీ మంజూరీ పొందని జల్సాఅయితే హిందువులు కూడ తాముజల్సా చేస్తామని సెలవడిగుండిరి. కానియింకా యియ్యలేదు. ఒకవేళ దేవళము లో జల్సేఆమ్ చేస్తామంటె జల్ది సెలవు దొరకు తుందేమో.

పొగాకు బేరము

మన హైదరాబాదు నాన్‌ముల్కి పత్రికలకు సప్లై చేసేదానికి రెండు సంఘాలేర్పడును. అందు ఒకసంఘము మానేసేను సేనేచర్యలుచూస్తె నాకొక జరిగినకథ జ్ఞాపకము వస్తుంది. మారింధు వారొయిన ఒకనాడు ఇద్దరకొమరుల్ను మాపాడు కుంటుంటేవిన్నాడు. నాన్నగమాట్లాడుకున్నారు. "పట్నంలో పొగాకుధర శానా తేజు అయింటట. మట్టేకి రెండు రూపాయలట. మాచిట్టం అమాటలు వింటూనే చక్కాలేచి ప్రక్కవూర్లోక పోయి మొదటపట్టా వాళ్లతో ఒరే! ఓపొగా కట్టిస్తావు. అన్నాడు. నాద్దరు ౬౦ పుట్లిఅన్నారు. సరేతూచు అన్నాడు. ట్రా ౨౦౦ పుట్లు తూకం చేసికొని పట్నంవచ్చినాడు. పట్నములో ధర ౬౦ యివ్వలేనన్నది. అసలు ఆయనకు ౪ వేలు నష్టము.

ఈలాగేనున్న సోడ్యాసుగాండ్లకథ. ఎవరైనయిద్దరు మాట్లాడుకుంటే అవార్తలు ఒక్కొక్కతూరి పత్రికల కెక్కుతాయి. వాటిని ఒక్కొక్కతూరి ప్రకటించను గూడ ప్రకటిస్తారు. తెర్వాత పత్రికలకు నోటీసుబునస్తే పత్రికవాండ్లు వీండ్లను విచారిస్తే బెల్లంగొట్టిన రాళ్లలాగు గమ్మున జవాబియ్యకుండా కూర్చుంటారు.

అంకికిచ్చింది అద్దెను

అందుకుగాను అరునూర్లు

ఈసర్వేసువారి ఆదాయము. ౩౦ అందాజ వుంటే ఖర్చుమాత్రము సిగిరేట్ల దేఖిలు ౪౦ వున్నట్లున్నది. దీన్నిచూస్తె నాకిఒకొక కథజ్ఞాపకము వస్తావున్నది. ఒకకడప దేశపు సెట్టి అగ్గువకదాయని అంకియను వేశ్యకు అద్దెను జొన్నలిచ్చి దాని సహవాసము చేసినాడు. తత్ఫలితముగా తనకంటిన జాడ్యమును నివారించుకొనుటకుగాను మద్రాసు ఆస్పత్రిలో ౬౦౦ రూపాయిలు ఖర్చుఅయ్యెను. లక్కుడికి కుదురలేదు. వాపసువచ్చినతన గ్రామములో ఇచ్చినాడు. ఆయనకొడుకులు మానాయన ఏమి సంపాదించినాడో తెలుకేముందో చూతామని ఖాతాలో ఖరుపద్దు చూచారు. అందిట్లు వ్రాసినారు, "అంకికిచ్చింది అద్దెను అందుకు గాను ఆరునూర్లు", కనుక ఓ సర్వేసునా యనలారా? మీ రెందుకీ సూగూరు యెట్టినిమో స్తావున్నారు.

"సవరించుకునే యిష్టముంటె సవరించుకొండి. లేదానదితెయ్యండి. ఎందుకీ వృథాఆయాసము."

పంచమ వేదము——

విచిత్రపురుషుడైన మనమధ్వాచార్లవారు ఇల్లిమనపట్నానికి దయచేసినారు పోయినసంవత్సరము విరంతువులపై పీరే యుద్ధముచేసిరని. అప్పుడువీరివద్ద ౧౦౦౧ వేదాలున్నావని చెప్పియుండిరి. ఈ ౧౧ వేదాలలో నవేదములో నొకకొత్త సృష్టిక్రమమును వీరుసిద్ధించినారు. ఇంతవరకు చాతుర్వర్ణాలున్నవనియు అంను బ్రాహ్మలునోటినుండి శూద్రులు కాళ్లనుంచి పుట్టినారని అంటూవుండిరి. మనమధ్వాచార్లు క్రొత్తవిషయము మొన్న సనాతన సభలో సెల విచ్చారు. పంచములు—అనగాఆదిహిందువులు. ముఖమూత్ర విసర్జనస్థానమునుండి పుట్టినారని చెప్పినారు మూత్రస్థానమునుండి ఆదిహిందువులే కాక మధ్వాచార్లుకూడ వచ్చినారని అనుకొనియుంటిమి. మలవిసర్జన స్థానమునుండి యెవ్వరుయుద్భవిస్తె సంభవిస్తుందో యేమో!

ఇట్లాంటి సనాతనులవలన హిందూమతమునకు గౌరవము లాభము. యేమన్నా వుందా ని వశిశ్న!

మనమధ్వాచార్లు గ్రంథాలమాపా తిమాపా సిద్ధాంతాలు లేవదీసినారు. ఎవ్వరికులము బుట్టినారో వారిట్లే వుండవలెనంట. మధ్వాచార్లే యొకమాలవాడై పుట్టింటే యీమాట అంటుండెనా చెప్పండిమరి? పూర్వకాలములో శ్రీంద్రబుషులందరు సరిగా పుట్టినారా? నట్టిఆచార్యసిద్ధాంతాలను కిమ్మనక విన్నవారిదా సభ్యులేక చెప్పినవారిదా తప్పు?

లాహోరులో ఒకమసీదును—ఒక దేవాలయమును పగులగొట్టివేయుట

మున్సిపలు సంఘమువారి తీర్మానము

లాహోరు, మే 19 —

20 యేండ్లక్రితము లాహోరులో నికల్సను రోడులో ఒక హిందూ దేవాలయమును ఒకమసీదును కట్టబడెను. వారు ముందుగా మునిసిపాలిటి వారి అనుమతిని బడయకుండ వాటిని కట్టిరి. 15 ఏళ్ల క్రితమీ సమాచారము మునిసిపలు సంఘమువారికి తెలిసెనుగాని అపుడు వారేట్టి చర్యను జరుపలేదు. ఈ సంవత్సరము వీటిని పగులగొట్టునట్లు మునిసిపాలిటివారు నిశ్చయించిరి. అందుపైని చాలమంది వీరిని బెదరించుచు లేఖలను వ్రాసిరి. నేడు జరిగినసభలో వీటిని పగులగొట్టవలెనని రినియే మరల స్థిరపరుపబడెను. వీరు పోలీసువారి సహాయము కోరిరి.

జమయతుల్—ఉలేమానియంతకు 2 సం॥ కఠినశిక్ష

ఢిల్లీ, మే 19:—

ఎమర్జెన్సీ పవర్సు ఆర్డినెన్సుక్రింద జమెయతుల్ ఉలేమాకునియంతయగు మౌలానా నూరుద్దీన్ గారికి 2 సం॥ కఠినశిక్ష విధింపబడెను. ఢిల్లీనుండి 24 గంటలలో వెడలిపోవలెనని ఆయనపై నోటీసు 6 తారీఖున జారీచేయబడియుండెను, కాని చాందినీచౌకులో ఊరేగింపుజేసి ఆయన యుత్తరువును ఉల్లంఘించెను.

రఘునందన శర్మగారిపై కేసు మే 21 తారీఖు వరకు వాయిదా వేయబడెను.

ఒక ఖైదీని నిర్ణీతకాలముకంటె హెచ్చుగా చెరసాలలో నుంచుట

ఈ పొరపాటుచేసిన గుమాస్తా ఆఖైదీకి రోజు ఒక రూపాయి చొప్పున యిచ్చుకొనవలెనని అధికారులాజ్ఞాపించుట

కన్ననూరు మే 19.—

ఇచటనొక ఖైదీ మామూలు నేరమునకు శిక్ష ననుభవించుచుండెను. అతనిని వదలి పెట్టవలసిన తేదీని గుమాస్తా పొరపాటున వానిని వదల్లలేదు. మరి ఆరునెలలు హెచ్చుగా ఖైదులోనుంచిరి. అందుకు రోజుకు ఒక రూపాయి చొప్పున యీ ఆరునెలలకు 180 రూపాయిలు గుమాస్తా ఖైదీకయియ్యవలెనని అధికారులు ఆజ్ఞాపించిరని తెలిసినది.

పల్లెటూరి ప్రజల నివేదనము

బొల్లేపల్లి

(విలేఖరి)

గోపాలరెడ్డి గ్రంథాలయము."

ఈ గ్రంథాలయము ౧౯౩౧ సంవత్సరమున స్థాపింపబడినది. రెండుఅల్మారీల నిండ పుస్తకములతోను కుడ్యములందు జాతీయనాయకుల చిత్రపటములతోను స్వంత భవనముగలదై యున్నది. ఆరంభమున డి శ్రీయుత రావి. లక్ష్మారెడ్డి గారును కార్యదర్శిగను శ్రీయుత పింజాల సత్త్యయ్యగారు సహాయ కార్యదర్శిగను పని జేయుచుండిరి వీరిగ్రంథాలయాభివృద్ధికై జేసినకృషి ప్రశంసనీయము. వైశాఖశు॥ ర తేదిన గ్రంథాలయ భవనమునందు సభ్యులందరును గూడి నూతనముగా శ్రీయుత ఈరోజీ, సుదర్శనంగార్లను కార్యదర్శులుగా నెన్నుకొనిరి. వీరుగూడా పూర్వ కార్యదర్శులవలెనే యుత్సాహముగా కార్యనిర్వహణ జేయుచుందురని నమ్ముచున్నాము.

ఫుల్టాచోరు కొత్వాలుకు దాటా

వీరిల పంపుగకొటికై కోట్టమువద్ద ఉచితముగాక మ్మలు కట్టెలు దెచ్చెసందులకు నిరాకరించి నందులకు ఈగ్రామపు మాదిగవారిని „గులాంరసూల్"ను ముత్తేదారు కఠినముగా కొట్టెను. కొట్టి ఫుల్టాచోరు కొత్వాల్కు దాటా, అన్నటులమీరు నాపై దావాజేసుకొని పొందని సగర్వముగా బలికెను. మాదుగులకు ధైర్యము, ఐకమత్యమున్న ముత్తేదారు గారికే దావాజేసుకొనగతి వచ్చేది.

రక్షకభటులా లేక భక్షకభటులా?

ఈ గ్రామమునందు కోమట్లు, తమవద్దనుండి ముందు అన్యాయముగా పోలీసు వారిచే తీసుకోబడుచున్న వెట్టిని బందుజేసిరి. దానిపై పోలీసు వారు కోమట్లందరిపై అన్యాయముగ యొకనేరమారోపించి, అసహ్యమైన భాషలాడి, చాలాన్ చేసెదమని భయపెట్టి, తుదకు అయిదు రూపాయీల లంచముచే నాటకము ముగించిరి. ఇటువంటి చిన్న విషయములు పత్రికయందు వ్రాయుడ కారణమేమని పాఠకులు ప్రశ్నింతురేమో! ఇటువంటి విషయములు గ్రామములయందు సర్వసామాన్యముగ నున్నవి. పైయధికారులు వీటిపై శ్రద్ధవహించి, తమక్రిందివారిని పలకరించక పోవుటయే దీనికి కారణము.

గాలిపల్లి

(స్వకీయవిలేఖరి)

ఇద్మాంది పాఠశాలల యెత్తివేయబడుట
తత్పాఠశాలలోపాధ్యాయుల దుర్భరస్థితి
(కరీంనగరుజిల్లా)

కరీంనగరము జిల్లాలో యిప్పుడిపదే పదునెనిమిది ఫరీహోర్థ (ఇబ్తిదాయీ) పాఠశాలలు యెత్తివేయబడినవి ఈపాఠశాలల యుపాధ్యాయులకు ౧౩౪౨ ఫస్లీ ఆబాన్ మాసాల మొదలుకొని యిదివరకు వేతనములు లభించలేదు వీరిలోకొందరికి ౧౩౪౧ ఫ. అమర్దాదు నెలనుండియే వేతనము దొరకలేదని తెలియుచున్నది. వీరు వేతనముల కొరకు జిల్లామొహతెమీం గారియొద్ద రెండుపర్యాయములు విజ్ఞప్తులు పెట్టుకొనిరట, కాని ప్రత్యుత్తరము బడయు భాగ్యము వారికి లభించలేదు. ఎన్నియో పర్యాయములు నాజర్లువారితోచెప్పుకొనిరి. దానిపై "నేనేమి చేయుగలను సదరునుండి మంజూరీ రాలేదు. ఇంతలో రావచ్చును." అనిచెప్పి యూరడించుచు వచ్చిరి. పాపము! ఉపాధ్యాయులు గూడ నేడో రేపో జీతములు రాగలవను విశ్వాసముతో పాఠశాలల సేవ పూర్వమువలెనే చేయుచువచ్చిరి. గ్రామములలో ఉపాధ్యాయత్వ మెంతకష్టసాధ్యమో వేరేచెప్ప నక్కఱలేదు. వారు యెన్నియో కష్టములకు లోనై యిట్టికష్టసాధ్యకార్యము నెరవేర్చినను తుదకు వారికి జీతములు కూడ చిక్కకపోవుట యెంతయు పరితాపకరము సాధారణముగా నితరాధారములు లేనివ్యక్తులే స్వల్పవేతనములు గల యీయుద్యోగములలో ప్రవేశించుచుందురు. ఇట్టియెడ వారికి ఒక సంవత్సరము లేక దానికి మించినకాలమునుండి జీతములు చిక్కకపోయినచో వారిగతి యేమికావలసినది? వారు అప్పులుజేసికొని కుటుంబనిర్వాహణము జేసికొనుచు వచ్చిరి. మాకిప్పుడు వేతనములు లభించునా? మేమెప్పుడు ఋణబాధా విముక్తులమయ్యెదమా? యని కొండంతయాశతో యెదురు చూచుచుండిరి కాని వారి దౌర్భాగ్యవశమున ౧౩౪౨ ఫ. అర్దిబెహెష్టు నెలలో వారికి మొహతెమీం సా॥ తాలీమాతు నుండి నీక్రింది యంశములు గల మురాసిలా వారికందినది.

పదునెనిమిది ఇద్మాంది పాఠశాలలకు ౧ ఆజారు ౧౩౪౨ ఫ. నుండి సహాయము నిచ్చుటకు గుంజాయిషులేదు కాన పై పాఠశాలలు ఖాస్గీగా నడుపుకొనబడవచ్చును.

పై మురాసిలా ౮ అర్దిబెహెష్టు తారీఖున జారీ చేయబడినది. ఆజారు మాసమునుండి గుంజాయిషు లేదని అర్దిబెహెష్టునెలలో తెలియజేయుట యెంతఅన్యాయమో బుద్ధిమంతులగు వారికి చెప్పవలసిన యావశ్యకతయే లేదు. వారికిఆజారు నెలలోనే తెల్పిన గ్రామములలో ప్రజలనుండి వారికి తగినంత లభింపగలుగుచో పాఠశాలలను సాగించుచుండిరి. ఈ అయిదుమాసముల జీతములిచ్చువారెవరు? అప్పులిచ్చిన వారూరకుందురా? వారు మిక్కిలిగ బాధించుచున్నారు. పరువు ప్రతిష్ఠల దీయుచున్నారు. ఇట్టిదశలో ఉపాధ్యాయులుకింకర్తవ్యతామూఢులై యున్నారు.

విద్యావిషయములోనే „గుంజాయిషు" లేదట. జనసామాన్యములో విద్యను వ్యాపింపజేయుటకు గ్రామగ్రామమునను పాఠశాలల నెలకొల్పవలసియుండు నిక్కాలమున ఉన్న పాఠశాలల నెత్తివేయ జూచుట శోచనీయాంశము. ఉచితముగా విద్యగఱప బడినను ప్రభుత్వ పాఠశాలలకేమొ తోకష్టముమీద ప్రజలు తమబాలుర బంపుచుండ ఉపాధ్యాయులబెట్టి వారిజీతముల భరించి తమబాలురకు విద్యాభ్యాసము చేయించగలరని విశ్వసించవచ్చునా? పాఠశాలలను విరమించుట గ్రామజనులకు విద్యాగంధము అంటకుండ జేయుటయే యగును ఇంకనుగొన్ని ప్రైమరీ పాఠశాలలను లోకల్ ఫండు పాఠశాలలుగా చేయుటకును ఆలోచించుచున్నారని వినుచున్నాము. ఇది పాడిగాదు. రాష్ట్రమంతట యిట్లెన్ని పాఠశాలల విరమించుటకై యాజ్ఞలు గావింపబడినవో!

శానదయామయులగు ప్రభుత్వమువారు పైయంశములను విచారించి పైపాఠశాలలోపాధ్యాయులకు ౧౩౪౨ ఫ. అర్దిబెహెష్టు నెలవరకును వారికి రావలసిన జీతముల త్వరలో నిప్పించు నేర్పాటుల గావించియు పాఠశాలల విరమింపక నట్లే యుంచి వారు యితరాధారములు లేనివారుగాన వారిని మరల యాపదవిలోనే నియోగించియుపాధ్యాయులను ప్రజలను కృతార్థులనుగా జేయుదురుగాక.

దేవరకొండ

జమాబంది తమాషా

గోలకొండపత్రిక సంచిక ౩౧ చూచి చాలా చాలా విచిత్రమైనది. కారణమేమన, అలీజనాబు మిర్జాగులాం మహమూదు బేగుసా॥ అవ్వలు తాలూకాదారుగారు స్వంతంగా జమాబంది చేయుట విశేషమే. వీరుమిగుల సరళస్వభావులు. సత్యశీలురు రైతులకు చాలావీరివల్ల లాభకరమైన మాటదృఢమే కాని ఏటేటు పట్వారీలకు అత్యంత క్రోధావేశులు. వాండ్లదెయ్యొక్క దురదృష్టమేమో! రైతులపైవున్నంత సరళహృదయము వీరిపైలేదు. వారికివుండునేమో కానిఒకరిస్వాధీనములో వుండియున్నారు. వారికి కావలసినవారొకరున్నారు. ఒక్కొక్క పట్వారీవెంట జమాబందీ విమర్శనమై ఒక్కొక్క గ్రామమునకు ౨ ౩ దినములు పట్టినవి. ఆయెర్రా ఏకునాపెట ఎంతమూరి వత్తురని వారికి యెంత కనికరం లేదాయెను, చూడండి. మ॥ గుర్రింపూరు తాలూకే దేవరకొండ గ్రామములో ఒకకోమటికొంప. పనివారు సరిపోయేమందిలేరు. ఇచ్చట ౫ దినములు ముకాం చేసి ఆఖరుమొకా జమాబంది ఖతంచేసుక నల్లగొండకు పట్వారీ యావత్తు పట్టుకపోయినారు. వారివెంటరాని బీద పట్వారీలను పోతుపోతు ఘంటముంచుగా గుర్రింపూరు బంగ్లావద్ద ఒకభటుని అతనిపేరు (మహమ్మదు సా॥) తహశీలు జవానట. రానివాండ్లను ముంతక్తలీ, బరుతర్ఫ చాయుటమున్ను, పైవాక్కు తేటపరచి సాయంత్రివేళ నలగొండ వెళ్లిరి. అక్కడకూడా దేవరకొండ తహశీలు జమాబంది కాలేదట జనగాముకు పట్టుక మోటారుకు కట్టుకొని పోయినట్లు వినుచున్నాము. దయామయులగు సర్కారువారు గమనింతురుగాక. మొగలాయి వ్యవహారము తిరిగియిప్పుడు తటస్థించినది. న్యాయిమిక వీరివల్ల వెళ్లి పెండవాల్లాపోయినది. (విలేఖరి)

జ్యోతిష్యము

మొదటిప్రశ్నకు ఏ ... అణాలు, తర్వాత ప్రతిప్రశ్నకు రెండు అణాలు.

రెండు సంవత్సరముల ఫలితము రు ౨-౦-౦

పూర్తి జాతకఫలితము „ ౫-౦-౦

లేఖకు ద్వారా ... తెలుసుకోదలచువారు ... పుట్టిన సరియైన కాలమును సరియైన ... తెలుపవలయును.

చిరునామా:—వి. ఎస్. ఆచార్య 510 A రెసిడెన్సీ
బజారు (రెసిడెన్సి పోస్టాఫీసు వెనుక)
హైదరాబాదు (దక్కన్)

గోలకొండ పత్రిక
అంగీరసనామ సంవత్సర వైశాఖ ౨౮ ౨
బుధవారము

బాబుబిపిన్ చంద్రపాలు

బిపిన్ చంద్రపాలుగారు శనివారమునాడు కీర్తిశేషులైరని వినుటకు చాల చింతిల్లుచున్నాము. మహాత్మా గాంధీగారి యసహాయోద్యమము ప్రారంభమైన నాటినుండి వీరు దేశనాయకత్వమును మానుకొని పలుమారు దేశప్రతికూలముగా ఆంగ్లోయిండియను పత్రికలలో వ్యాసములు వ్రాయుచు ప్రచారముచేసిరి. మన రాష్ట్రములో వీరి నెఱిగినవారు చాలయరుదేయని చెప్పవచ్చును.

వీరు ౧౮౫౮ వ సంవత్సరమున అనగా మూటినీ (గదర్) జరిగిన సంవత్సరమున జన్మించిరి. వీరు ౨౦ సంవత్సరముల వయస్సువాడే దేశీయోద్యమములందు పాల్గొనమొదలిడిరి. వీరత్యంతమేధా సంపన్నులు ఉపన్యాసమిచ్చుటలోన ద్వితీయులని పేరొన్నికగన్నవారు. ౫౦ వేలజనుల సభలో నైనను కంచుమ్రోగినట్లుగ గొప్పధ్వనితో నందఱికిని వినబడునట్లుగా గర్జించువారు.

౧౯౦౫ వ సంవత్సరమున బెంగాలువిభజన జరిగిన కాలమున త్రీవ్రప్రతికూలముగా ప్రచారము చేసినవారిలో వీరు ముఖ్యులు. ఆకాలములో దేశీయుద్యోగము మూడు ప్రాంతములపై యాధారపడి యుండెనని జనులంటుండెనేవారు. "బాల్ లాల్, పాల్" అనగా బాలగంగాధర తిలకుగారును లాలాలజపతిరాయిగారును, బిపినచంద్రపాలుగారును నీముగ్గురే దేశభక్తులని నాకాలమందను కొనుచుండిరి. ఆకాలములో వీరొకతూరి మద్రాసునకురాగా వచ్చుటి పెద్దలందఱును వీరితో మాట్లాడిననేమి ప్రమాదమోయని భయపడెడివారట.

౧౯౦౭ లో వీరు మద్రాసునకు వెళ్లినప్పుడీ విషయమునే యిట్లువచించిరి. "In 1907 I came on a Stormy patrol" నేను ౧౯౦౭ లో గడబిడచేయుచు వచ్చితిని. ఈ పదియేండ్లలో దేశమందు మార్పులు కలిగినవని యీప్రకారంచెప్పెను. "The Heterodoxy of one age is the Orthodoxy of another What was sedition in 1907 is the reigning passion of 1917" ఒక కాలములోని వచ్చనిభావములు ఇంకొకకాలములో నచ్చినవగును. అని చెప్పెను.

వీరాకాలములో తమభావములను నిర్భీతితో ప్రకటించెడివారు. అనీబిసెంట్లుగారు ఢిల్లీకాంగ్రెసువారు వేల్సు యువరాజు నాహ్వానింపవలెనని తీర్మానించినందులకు ఆగ్రహించుకొని తమన్యూయిండియా పత్రికలో కాంగ్రెసును తెడతిట్టిరి. అందుపై పాలుగారు క్రుద్ధులై మద్రాసులో నుపన్యసించుచు నిట్లు వచించిరి. "Why should we invite the Prince of Wales we are not in a 'mood to invite him. What are we to present him with whne he come. Are we to present him with the thousands and thousands of detenues in south & Bengal, Are we to present him with the impending famines are we to present him with the black bills (Rowlatt act) మేము యువరాజును ఆహ్వానించు బుద్ధితో లేము. రాకవచ్చిన వారికేమి బహుమతి యియ్యవలెను. వేలకొలదిగా విచారణలేక శిక్షితులైన బెంగాలుఖైదీల నియ్యవలెనా? లేక దేశమందుకలుగుచున్న క్షామముల నజరానా యియ్యవలెనా? లేక రౌలట్టుబిల్లును కానుకగా నియ్యవలెనా" అని గర్జించిరి

౧౯౨౧ లో సత్యాగ్రహము ప్రారంభముకాగా పాలుగారిని బారిసాలు మహాసభ కధ్యక్షులనుగా జేసిరి. కానివారు గాంధీకి వ్యతిరేకముగా మాట్లాడుటచే సభలో అల్లరులు మొదలుకాగా పాలుగారిట్లు వచించిరి. "You wanted magic but I gave you logic మీరు గారడీకోరితిరి నేనుమీకు తర్కమునే యిచ్చితిని"

వీరు రాజకీయ మందారి తెలిసవారు అర్థశాస్త్రమందు పెట్టినదిష్టము ఎటువంటి క్లిష్టమగు అర్థశాస్త్రసమస్యలనైనను నేమియు తెలికుని వారి సులభముగా నర్థమగునట్లు బోధచేసెడివారు రాజకీయ సమస్యలలో భావివిషయముల జ్యోతిషముపలె సూచించెడివారు. గాంధీగారి అసహాయోద్యమమును ఖండించుచు కాంగ్రెసులో హిందూస్థాన సమస్యలతో తుర్కీదేశపు ఖిలాఫతు సమస్యను లంకెవేయుట గొప్ప పొరపాటనియు ఖిలాఫతుసమస్య పరిష్కారమైనతో ముసల్మానులకు కాంగ్రెసుపై శ్రద్ధయుండదనియు చెప్పిరి. ఈ లంకె అపవిత్రమైనదనిరి, (It is unholy alliance) వారు చెప్పినరీతిగానే నిందుమించు జరుగుచువచ్చెను. అనాడుండిన హిందూముస్లిం ఐక్యత నీనాడు లేదు. ఆనాడు ముసల్మానులో ప్రతిసభయందును గావింపబడుచుండిన కృష్ణమహస్వాముగు ఘోషణము నీనాడెందును గానరాదు. ఆ జయజయధ్వానము లెక్కడ పోయెనో? ఈనాడా యుత్సాహము పరస్పర కలహములలో చేరిపోయినది. పాలుగారి వాక్యములు దినదినము స్మరణకేవచ్చుచున్నవి.

పాలుగారు కేవలము రాజకీయ నాయకుడనిరాపించుట సరికాదు. వారు వేదాంతులు, వైష్ణవమతము అందు వంగీయ వైష్ణవమును గుఱించి వారు ప్రత్యేక పరిశోధనలు చేసినట్టివారు. వారు జాతిలో శూద్రులు. అయినను తాము రెండు మారులు బ్రాహ్మణ స్త్రీలనే అర్థాంగినులగా స్వీకరించినందున "నేను పూర్ణముగా బ్రాహ్మణుడనైతిని" అని చెప్పుకొనెడివారు.

సుమారు ౧౫ సంవత్సరములనుండి వారు తమ యావజ్జన్మముచేసిన దేశసేవను మంటగలిపి దేశశత్రువులతో చేయిగలిపి బిసెంటుగారి వలెనే గాంధీని దూషించుటలో కాలముగడిపిరి. ఇది మనదేశములో క్రొత్తదిగాదు, సురేంద్రనాథు బెనర్జీకూడ చేసెను. యిప్పుడుశ్రీనివాస అయ్యంగారట్లేచేయుచున్నారు. బిసెంటును వీరికి తక్కువగాదు. ఇది దేశ దురదృష్టమనవలెను.

ఎట్లైననేమి యీవ్యక్తి యంతరించుటచే మహానాయకులలోనొకరుపోయిరని యనవలసినదే. వీరియాత్మకు శాంతికలుగుగాక.

దుర్వ్యయము

మన ప్రభుత్వము వారికి ద్రవ్యము హెచ్చుగానుండిన దానిని సద్వినియోగమున వ్యయముచేయుట కెన్నియో మార్గములు కలవు, కాని మనరాష్ట్రములో పత్రికలకై ప్రభుత్వమువారు వ్యయముచేయుపద్ధతి మాకు చాలవిచారము కలుగుచున్నది. ఎక్కడలేని పద్ధతి మనరాష్ట్రములలో నొకటియున్నది. మనరాష్ట్రపత్రికల చందాలు ప్రభుత్వమువారికొక తరహా నవాబులకు రాజులకొక విధము, మామూలి చందాదారులకొక విధమైయున్నది ఇట్లు హెచ్చువ్యయమిచ్చి మన ప్రభుత్వమువారు తమకు వచ్చినపత్రికలను వందలకొలదిగా గొనుచున్నారు. ఇంతేకాక బయటిపత్రికకు వేలిచ్చిప్రోత్సహించుచున్నారు. ఇదియిట్లుండ మనరాష్ట్రపత్రికలకు రాయుటకుతింతీ సమాచారములను తామే సైకమిచ్చి తెప్పించి నష్టపరచేయుచున్నారు ఇట్లుచేయుటవలన ప్రతిమాసము ౨౦౦౦ రూపాయిలు వ్యయమగుచున్నవి. బ్రిటీషుఇండియాలోగాని, యేయితరసంస్థానములోగాని, ప్రపంచమందు మరెచ్చటనువిట్టి పద్ధతిలేదు. పత్రికలు స్వయముగా నేదినము వార్తలనాదినము సొంతఖర్చుపెట్టి తెప్పించుకొనజాలకున్నచో జీవించియుండుటకు అర్హతలేనట్టివని చెప్పినను నతిశయోక్తి కానేరదు. మనరాష్ట్రపత్రికలకు మనజిల్లాలలో, మనతాలూకాలలో, మన గ్రామములలో నేమిజరుగుచున్నదో తెలియదవచ్చును. అట్లైనను దేశవార్తలేవారు విలేఖకుల మూలమున తెప్పించుకొనలేనప్పుడు వారికి సముద్రమువతలి వార్తలతో నేమిపని. ఈప్రకారముప్రభుత్వమువారు ఈ పత్రికల నెంతకాలము పోషింపగలరు. మా పత్రికటన శాఖవారికీ విషయమున శ్రద్ధవహించి యికముందిట్టి యనవసర వ్యయమును చేయకుందురుగాకయని మనవిచేయుచున్నాము

శ్రీ. శే. పండిత కేశవరావుగారు

గతశనివారము నాడు సాయంత్రమున మహారాష్ట్రప్రవిఖ్యాత నాయకాగ్రేసరులగు పండిత కేశవరావుగారు పూనా నగరమునందు ఆకస్మికముగ దివంగతులైన వార్త రాష్ట్రవాసుల నందరను దుఃఖమున ముంచునమట అతిశయోక్తి కాజాలదు కేశవరావుగారిని నిజామురాష్ట్రములోని ఆంధ్రులలోనేమి, మహారాష్ట్రులలోనేమి, కర్ణాటకులలోనేమి, ఎఱుగనివారును, కీర్తింపనివారును నుండజాలరని మేము ఘంటాపథముగ జెప్పుచున్నాము

వీరు యీరాష్ట్రములోని పర్భనీజిల్లా యందలి కోరట అను గ్రామవాస్తవ్యులు. బాల్యమున పేదరికము ననుభవించిరి. వీరితండ్రిగారు ఒకవర్తకుని యొద్ద నెలకు ఎనమిది రూప్యముల ఉద్యోగ

మన సంరక్షణనిచ్చి వీరే చెన్నపట్నమునందు వారు, వీరికి విద్యార్జన కర్హమైన అనుకూలమును సామర్థ్యమును లేనందున వీరి పెద్దలు ఔరంగాబాదులోనుండు బావగారికడకంపిరి అచ్చట వీరు సాధారణపద్ధతిని ఉర్దూ పారసీలు అభ్యసించి కొలదికాలము నెలకు పదునేను రూప్యముల జీతముపైన ప్రభుత్వోద్యోగము చేసిరి తరువాత వకీలుపరీక్షయందు ఉత్తీర్ణులై ఆదేనగరమున పనిచేయ నారంభించి సుమారు ౪౫ సంవత్సరములకు పూర్వము విఖ్యాతన్యాయవాదిగా నుండిన పండిత రామాచారి గారికడకు వచ్చి వకీలుగా పనిచేయ నారంభించిరి. తరువాత వీరి కావృత్తియందు ఎంతో యభివృద్ధి యేర్పడినది. పదిసంవత్సరములక్రింద ప్రభుత్వమువారు వీరిని ఉన్నతన్యాయస్థానము (హైకోర్టు) నందు జడ్జీగా నియమించిరి. ఆపదవియందు అయిదు సంవత్సరములు సగౌరవముగ కర్తవ్యముల నెరవేర్చి నెలకు వేయిరూప్యముల ఉపకారవేతనము (వజీఫా) పొందిరి. అటుపిమ్మటకూడ ఇటీవల చనిపోవు వరకు వకీలువృత్తియందుండిరి. సుమారు ౬ మాసముల నుండి నేత్రదృష్టియందు మాంద్యత యేర్పడినందున బొంబాయినగరమున చికిత్సార్థమేగి, తరువాత పునహావచ్చి ఆకస్మికముగ యశఃకాయులైరి. వీరికి ముగ్గురు కుమాళ్లును, ఒక పుత్రికయు, పత్నియు గలరు.

న్యాయవాదవృత్తియందు ఈరాష్ట్రమున ఎంతయున్నతి కవకాశముకలదో దానిని పొంది ఉద్యోగమున న్యాయవాది పొందదగిన గౌరవపదవిని పొందిరి ప్రజాహితకార్యములందు వీరిపాల్గొనని ఉద్యమమే లేదని చెప్పవచ్చును దానధర్మముల విషయమున వారిద్రవ్యసహాయమును పొందని సంస్థ హైదరాబాదునందు ఏదైనకలదా యని సందేహింపవలసియుండును. నేడు వీరిమరణమువలన ఎన్నిసంస్థలో పరితపింపకమానవు. వీరియౌదార్యమునకు కులములయొక్కగాని మతములయొక్కగాని హద్దులుండవయ్యె. గత ౨౦ సంవత్సరముల కాలమునుండి శాసననిర్మాణసభలో సభ్యులుగానుండి ప్రజాప్రాతినిధ్యములేని మన హైదరాబాదు శాసననిర్మాణ సభాసభ్యుడెంత సేవచేయగలడో అంత సేవచేసిరి. రాష్ట్రమునందంతట నొకటేయగు హైదరాబాదు పురపాలకసంఘమున ఎన్నిసంవత్సరములనుండి సభ్యులుగా పనిచేసి ప్రజల యామోదమును ప్రభుత్వము వారి యామోదమును బడయుచుండిరి, దేశములో జరుగుచున్న కాన్ఫరెన్సులలోగాని మహాసభలలోగాని, పరిషత్తులలోగాని వీరిసంబంధములేనిది యొకటియులేదు తుదకు ఆంధ్రమహాసభలకు సహితము జోగిపేట దేవరకొండవంటి దూరప్రాంతములకు వెళ్లి ఆంధ్రసోదరులయెడ సానుభూతిజూపి వారితోపాటు వానిలో కాముకూడ పాల్గొని ఆంధ్రుల కృతజ్ఞతకు పాత్రులైరి ఇట్టిసర్వతోముఖ ప్రజాహితకార్యతత్పరుడు మనదేశమునకేకాక ఏదేశమందైనను అరుదేయని చెప్పవచ్చును ఇట్టిదేశాభిమాని ఉదారశీలుడు, ఉత్సాహవంతుడు బ్రిటిషు ఇండియాలోనే యుండినచో ఎంతఘనకార్యములనైనను నిర్వహించియుండును కాని ఇచ్చటపనిచేయువారు, ఎన్నిహద్దులకు లోబడియుండవలయునునో తలంచినయెడల వీరి సేవ అమూల్యమని చెప్పవచ్చును ఇరువదియైదు సంవత్సరముల ప్రాయమునం అపారసేవచేసి చనిపోయిన ఈ మహాశయుడు ప్రాతఃసంస్మరణీయుడగుట నిస్సంశయము.

స్థానిక వార్తలు

శ్రీకృష్ణ తులాభార నాటకం

[మా ప్రత్యేక విలేఖరి]

వివేకవర్ధని థియేటరునందు శ్రీలక్ష్మీవిలాస్ నాట్యమండలి [గుంటూరు] వారిచే శుక్రవారం దినమున ప్రదర్శింపబడిన "శ్రీకృష్ణ తులాభారం" నాటకమును శాంతముగ విమర్శనదృష్టిచే చూచి ఈ నాటకమునకు రాజా బహదూరు వెంకట రామారెడ్డిగారు వచ్చియుండిరి. ఈ నాటకమున ముఖ్యపాత్రలన్నియు స్త్రీలచేతనే అభినయింపబడుచున్నవి, కేవలము స్త్రీలపాత్రనే స్త్రీలు తీసుకొనియుండిన మరెంతయో బాగుండెడిది. కాని పురుషుడు స్త్రీపాత్రవేయుటకన్న ఇది యెంతో విమర్శనీయమైన సంగతిగాదు.

ఇక్కడ నభినయించిన యాక్టర్లనుగూర్చి కొంత వ్రాయవలసియున్నది. వీరు స్త్రీలుగాబట్టి వీరి యాక్టింగు ఎటులుండినప్పటికిని పాటలు బహు రమ్యముగ నుండెను. మధురమైన కంఠములు! మోహనమిక్కిలి ఇంపైనపాటలు!!! ఈనాటకమున నెన్నదగినవి క్రొత్తపాటలెన్నియో పాడి సభ్యుల నానందింపజేసిరి ఇందు ముఖ్యముగ సత్యపాత్రను ధరించిన శ్రీమతి లీలావతిగారి కౌసల్యనా ఖ్యాతిపాత్రులైయున్నది వీరిపాట, అభినయము ఇంపైనదిగాక వీరి సుందరాకారము సత్యపాత్రకు తగియున్నది. నారదుని పాత్రను వేసినట్టి యస్. ఆర్. వి శాస్త్రిగారు శక్తికొలది చక్కగా పాడి రంగమును ఉచితరసాభావము నొసగుచుండెను వీరి యాక్టింగుకూడా చాల విమర్శనీయమైనది. కొన్నిపాత్రలు ప్రేక్షకులకు విసుగు కలిగించుచున్నారు. ఇక్కడ గూర్చి ఏమియు వ్రాయనవసరములేదు. వీరు త్వరలో నే మరొక సుప్రసిద్ధ నాటకము "సావిత్రి" వేయుచున్నారని తెలియుచున్నది. స్త్రీలను నాట్యరంగమునకు వచ్చుటకు ప్రోత్సహించుటట్టి యీ నాట్యమండలికి సహజ నాట్యకళాభిమానులు హైదరాబాదు పౌరులచే తగుసహాయము దొరకవలెనని నమ్ముచున్నాము.

ఆర్యసమాజ కార్యదర్శిగారి ప్రకటన

సుప్రసిద్ధ పండిత కేశవరావుగారి నిర్యాణ సందర్భమున దేవిడీలో నేడు సాయంత్రము ౬ గంటలకు బహిరంగసభ జరుగును ఎల్లరుసభకు విచ్చేయ ప్రార్థింపబడుచున్నారు.

పత్రికటన శాఖ

శ్రీఖాదిర్ మొహినుద్దీన్ ఎం. ఏ. (బార్ - ఎట్ - లా) గారు పత్రికటన శాఖాధికారము స్వీకరించిరని తెలియుచున్నది

ఈ సందర్భమున శ్రీ పిక్తాలుగారు శ్రీ కె. కృష్ణస్వామిగారి స్థానమును పొందగలుగుదురనివినవచ్చు చున్నది,

సార్వభౌముని జన్మదినము

సార్వభౌముని జన్మదినము జూన్ ౩ వ తేదిన గుఱుపడినం అన్ని ఆఫీసులకు సెలవు యివ్వబడును. సార్వభౌముని గౌరవార్థమై శనివారము ౮ వ తేది గూడా నైజాం రాష్ట్రమంతయు సెలవు యివ్వబడునట్లు ఉత్తర్వు చేసియున్నారు.

కీర్తిశేషుని శాంతస్వభావమును మధురభాషణమును వారి యౌన్నత్యమునకును, ఔదార్యమునకును భూషణములై యుండెను. తమసత్స్వభావము చేతను విద్యాసక్తిచేతను వీరు ఉద్యోగముస్వీకరించువరకు బ్రిటిషుఇండియాలోని రాజకీయోద్యమములందును ప్రవేశముకలిగియుండిరి. వీరిమరణము విషాదకరము పరమేశ్వరుడు వీరియాత్మకు శాంతియు వీరికుటుంబమునకు దుఃఖోపశమనము కలిగించుగాక!

ఉద్యోగము

కరీంనగరు మొదటి తాలూకుదారు శ్రీనవాబుమహమ్మద్ నూర్ జంగ్ బహదూరుగారికి సెలవు నిచ్చు సందర్భమున ఉద్యోగస్థులను యీ క్రిందివిధముగా ఏర్పాటు చేయడమైనది.

కరీంనగరు డివిజనల్ ఆఫీసరు శ్రీ మౌల్వీ మొహియొద్దీన్ అహ్మద్ (హెచ్. సి. యస్.) గారిని తాత్కాలికముగా మొదటి తాలూకుదారుగను తహసీలుదారు శ్రీ సరవీర్గారిని శ్రీ మౌల్వీ మొహియొద్దీన్ అహ్మద్ స్థానమున తాత్కాలికముగా నుండునట్లును నియమింపబడినది.

శ్రీ మౌల్వీ అహమ్మద్ అలీఖాన్ గారు సెలవు ముగిసినందున వారి స్థానములో కరోడగిరి డిప్టీ కమిషనరుగా నుండిన శ్రీ మౌల్వీగులాం ముస్తఫాసాహెబుగారుగారు తమయధాస్థానమును పొందిరి.

ఇంటి కన్నపు దొంగతనము

సికింద్రాబాదులో, సైబస్ట్రీటులో, శ్రీ సాహెబు చాంద్ అను మార్వాడి గృహములో నింటివారు బలారములో నొక వివాహ కార్యార్థమై పోయియుండగా, నొక దొంగతనము జరిగెను. సికింద్రాబాదులో ఆదేవీధిలో నివసించు వెంకయ్య అను నతడు ఆయింటికి వేసియుండిన తాళమును పగులగొట్టి లోనికేగి తలుపుగడ వేసుకొని, యింట్లో నున్న సామాగ్రిని వెదకుచుండెను అంతలో ఆయింటి నౌకరు తలుపులు లోపలి గడవేసియుండుట గాంచి ఆశ్చర్యపడి నావెనుక లోనున్న దొంగ నౌకరును గాంచి తాను వెదకుచుండినపనిని వదలిపెట్టి తలుపు గడతీసుకొని పారిపోవ యత్నించెను. అచ్చట నున్న నౌకరు, మరికొందరు మనుష్యులు కలిసి వానిని వెన్నంటిపట్టుకొని పోలీసువారి కప్పగించిరి. వానివద్ద కొన్ని తాళములగుత్తులు నొక డబ్బారము నుండెను. ఇతడు ఇదివరకు అనేక నేరములు జేసియున్నాడు. గంధిగూడ పోలీస్టేషన్ శ్రీ శాసనుల్ చెల్లప్ప గారు యీకేసును విచారించుచున్నారు.

కొరడా దెబ్బలు

బొంబాయి ప్రకటన శాఖవారు తెలుపునది

కరాచిజిల్లా చెరసాలలో నెలనూరుమంది ౨౦ జనవరిలో డిసాబీడియన్సు ఖైదీలకు యిసుకరాని దేశ కీర్తనలు పాడవలదని కొరడాతో కొట్టిరని, ఆఖైదీలు మంచినీరు గలవారనియు, వారిని అక్రమముగా కొట్టిరనియు పత్రికలు ఘాటైన వార్తలను వెల్లడించుచు వ్రాయుచుండెను.

నిజమేమనగా విప్లవ సంబంధములైన కీర్తనలు పాడుచుండిన వారుకలవారలకు కొట్టవలసినట్లు ఏర్పడెను. ముందు చెరసాల అధికారి మొదటించిన నియమ సాధారణమైన, శిక్ష అధికారము శిక్షించి, మరల అట్లు జేసినపుడు కొరడాలతో కొట్టబడుదురని ఖైదీలకు హెచ్చరించిరి. ఏప్రిల్ ౧౯ తేదిన సాతిక పరిమితము ఆదేశ సాంఘిక పరీక్షించుటకు పోయినపుడు ఈ ఖైదీలు ఆదేశకారము కీర్తనలు పాడ మొదలిడిరి. వారితో నుండిన ఇతరఖైదీలుగూడ వీరు పాడు పాటలను విని సహించుకొనిరి రెండేళ్ల సామగ్రియు పాకప్పుడు యింట్లో ఒకరొకరు ఖైదీలు బిగ్గరగా కేకలువేసి మొదలిడిరి అప్పుడు సూపరింటెండెంటు గారు అందులో ౧౫ మంది వారుగులను పట్టుకొని సెల్సులోనికి తీసుకొనిపోయిరి

క్రిమినలు ఖైదీలెవరు ఇందులో పాల్గొనలేదు. జైలు అత్యయము ఆక్రమించి జైలు పరిపాలనా విధానమునకు భంగము కలిగింపవలెనని ఉద్దేశ్యము చూపించెను, అందులో ౫ గురికి మాత్రము మనిషి ౧౫ కి ౩౦ దెబ్బలచొప్పున కొట్టవలెనుగా ఉత్తర్వు యివ్వబడెను. ఖైదీలు వేడుకొనినపుడు సూపరింటెండెంటుగారు శిక్షను స్వల్పముగా తగ్గించిరి. మరియొక సెల్లులోనున్న రాజకీయ ఖైదీ కూడ యున్నిమార్లు చెప్పినను వినక కేకలు వేయుచుండినందున అతనినికూడా కొరడాలతోకొట్టిరి. ౧౧ దెబ్బలు కొట్టినతరువాత అతడు వేడుకొనినందువలన అతనిని వదలిరి. కొరడాలతో కొట్టవలసిన ముఖ్యత ఏర్పడెను. కొట్టకుండా యుండినచో పరిపాలనావిధానము చాల సంక్షోభమయ్యేడిది. అందరు ఖైదీలమాదిరిగానే రాజకీయ ఖైదీలుకూడ చెరసాల పద్ధతుల ననుసరించవలెను. ఆగ్రహముగు, విప్లవమగు చర్యలను రాజకీయ ఖైదీలు జరిపినయెడల, ఇతర సాధారణ ఖైదీలను ఇట్టిసమయములలో నెట్లు శిక్షింపబడుదురో అట్లే శిక్షింపబడుదురు.

వ్యాయామ ఉద్యమము సికింద్రాబాదు

ప్రొఫెసరు రూప్. వైబరుగారి ఉపన్యాసము

వ్యాయామ ఉద్యమమును ప్రోత్సాహింపవలయునని దేశప్రజలయొక్క గుణములను, ప్రజల ఆచరణలను బాగుపరచుటయందు ముఖ్యముగా శ్రద్ధకలిగిననేగాని, యీయుద్యమముయొక్క ఫలము కేలదు. వ్యాయామపుయుద్యమము వృద్ధిజెందుటకు ముందుగా మనుష్యులు ,,మంచిబంతువులు" గా మారవలయును.

జరిగిన ఘోరయుద్ధమునకు పూర్వము జర్మనీలో వ్యాయామవిద్యను [illegible] శరీరములోని కండరములను బలపరచుట ముఖ్యోద్దేశమై యుండెను. అటులచేయుట నరవరమని యుద్ధమువలన తేలినది. వ్యాయామ క్రీడలతో పాటు వ్యాయామపరిశ్రమలుజరుగవలయును. [illegible] గూడ వ్యాయామపరిశ్రమలు జేసిన చాలలాభకరమని యిటీవల దెలుసుకొనిరి. ఓడిపోయిన వారికిని అధోగతి సంభవించినవారికిని, వ్యాయామవిద్య అత్యవసరమని జర్మనీదేశస్థులు యుద్ధము ముగిసినతరువాత తెలుసుకొనిరి.

మద్యపానము

వ్యాయామ పరిశ్రమనొందు మనుజుడు మద్యపానము సేవించిన తనశరీరమునకు [illegible] గావించిన వాడగుచున్నాడు. త్రాగుబోతు [illegible] కారణభూతుడగును త్రాగుబోతుల శరీరములోను [illegible] తగ్గిపోవును త్రాగుడు వాని [illegible] చేయపరాదు.

సంభోగ పాపములు

మనుజులు చాలా సంభోగపాపము లొనర్చుదురు. సంభోగపాపములు కడంగిన మనము శరీరపటుత్వమును నిలుపుకొనజాలము. శరీరమును మనస్సును ఆత్మను పరిశుద్ధముగా నుంచుకొనుట వ్యాయామపరిశ్రమలకు ముఖ్యము. మంచిమార్గము [illegible] వదలుకొనుమనుట గాదుగాని మనుష్యులకు మంచి యలవాటులు కలుగునట్లు చెప్పుట మంచిగుణములను కలిగిన మనుజులు చెడ్డయలవాటులను క్రమేణ పోగొట్టుకొనగలరు

వ్యాయామము ఐకమత్యము

వ్యాయామములవలన [illegible] కావలసిన శక్తి యుత్సాహము కలుగును వ్యాయామమువలన ఐకమత్యమేర్పడును వ్యాయామక్రీడలయందు పరిశ్రమయందు ఆశక్తి శ్రద్ధ కలిగినవారు [illegible] సుందురు

వ్యాయామము ఆరోగ్యము దేహకాంతి

ఈకాలములో ఆరోగ్యవిద్య అత్యవసరము. ఆరోగ్యమును కాపాడ [illegible] వ్యాయామపరిశ్రమలు అతిముఖ్యము వ్యాయామ పరిశ్రమలవల [illegible] శరీర వైకల్యములను పోగొట్టవచ్చును

రేపల్లె

మైనేని శంకరలాలు గారికిశిక్ష

రేపల్లె, మే ౨౧:—

శ్రీయుత మైనేని శంకరలాలుగారు బహిష్కరణ పత్రముల పంచిపెట్టి నందులకు విదేశవస్త్ర దహన మొనరించినందులకు ౧౭౨. [illegible] ౩౨ తేదిన క్రిమినలు లా చట్టము ౧౭౭ (౧) సెక్షను క్రింద అరెస్టు చేయబడిరి [illegible] మేజస్ట్రేటు గారు ౧౯ [illegible] తేదిన విచారించి వీరికి ఆరుమాసములు శిక్షవిధించిరి.

సి హెచ్ బ [illegible] శాస్త్రిగారి అరెస్టు

సి హెచ్ బుచ్చిరామశాస్త్రి గారు [illegible] ౧౯ తేదిన అరెస్టు గావింపబడిరి

దుఃఖ ప్రదర్శక సభ

రాబోవు శుక్రవారము (౨౨ తేదీ ౧౩౪౧ ఫ.) సాయంత్రము ౬ గంటలకు, వివేకవర్ధనీ మైదానమున, హైదరాబాదులోని ౨౧ సంఘములపక్షమున విఖ్యాతనాయకాగ్రేసరులగు పండిత కేశవరావుగారి మరణమునుగూర్చి సంతాపమును ప్రకటించుచు వారి కుటుంబమునకు సమాశ్వాసమును దెలుపుటకై బహిరంగసభ సమావేశమగును. దయచేయ ప్రార్థితులు.

ఆః జనాబ్ నవాబ్ నాజర్‌యార్జంగ్ బహద్దరు హైకోర్టు జడ్జిగారు అధ్యక్షతవహింప నంగీకరించినారు.

గ్రంథవిమర్శనము

మల్లికార్జున రావు

ఇయ్యది శ్రీ కంభంపాటి అప్పన్నశాస్త్రిగారిచే ప్రణీతంబై [illegible] లోని [illegible] గ్రంథమాలచే ప్రకటింపబడిన సాంఘికనవల. ఈ గ్రంథమందలి విషయములు గ్రంథనామమునకు సరియైయున్నవి. ఇందుకథారచన, సంఘవిమర్శన, విపులముగా తేటపరచి యున్నదనియు, శైలి పాఠకులకు మిక్కిలి ఆనందదాయకముగ గలిగింపగలదనియు వక్కాణింప యత్యవసరము. ప్రకృతిపద్ధతి (Up. to, date style) ననుసరించి రచించిన నవలలో నిదియొకటి యని పేర్కొనదగును

ఇదివరకు రచించిన గ్రంథములలో కథాభాగమునకు వంగదేశమో, పశ్చిమోత్తరదేశమో, దక్షిణ హిందూదేశమో, రంగస్థలముగ జేయబడి యుండెనో గాని మనఆంధ్రదేశములోని చిట్టిరంగస్థలముల కేకూర్చిన గ్రంథకర్తగారి మాతృదేశాభిలాషత్వము వెల్లడియైనది.

ఇది కేవలము కల్పితమగు నవలయగు నప్పటికిన్ని ఇందలికథానుసారము పాఠకులకు చిత్తము నెడిదోచుచున్నది. ఏలనన, ఏరాజునో కథానాయకునిగ జేయక ఏరాజపుత్రికనో కథానాయకురాలుగ జేయక, నైజిక పరిస్థితుల ననుసరించియే రచించియున్నాడు. ఇట్టిగ్రంథమును నిజాంరాష్ట్రాంధ్రదేశమునకు సమర్పించిన గ్రంథకర్తగారెంతయు వంద్యులు.

లలితాబాయి తండ్రిగతించిన తరువాత మల్లికార్జున రావు తనతండ్రి మాటయందుగాని, తాను వివాహమాడినచో కట్నములు పొందగలననెడి యాశగాని యుంచుకొనక తన [illegible] వెంకటేశ్వర రావుగారి కుటుంబవృద్ధికై తాను [illegible] దృష్టితో నుండి లలితాదేవి కడతేర్చిన విషయము పాఠకులకు సద్బోధగా నేర్పడగలదు. బి ఏ పరీక్షలో నుత్తీర్ణులైన వారు దేశసేవను మఱచిపోయి ధనకాంక్షాపరులై ప్రభుత్వోద్యోగమును నపేక్షించి [illegible] తన దేశప్రజల, ప్రజానేతల బాధ్యతల మఱచిపోయి, వారేమి యొనరించునది తలచక ఆనందంబున నోలలాడుచు ఉండు అలవాటు గలదుగాని, దేశసేవ యొనరించుటకై స్వతంత్రవృత్తి నవలంబించుట రుదు. దేశమునకు రానున్న నిరుద్యోగమునకు హిందూదేశీయులకు నిదియొక సూచనగా నేర్పడుచున్నది

ఇట్టిగ్రంథమును రచించ ఆంధ్రవాఙ్మయమునకెంతో సేవజేయుచున్న శ్రీ అప్పన్నశాస్త్రి గారి మాతృదేశాభిమానమును శ్లాఘనీయము. ఆంధ్రులు ఇట్టిగ్రంథకర్తలను ప్రోత్సహించి తమ దేశాభివృద్ధికై యత్నింప మా ప్రార్థన

ఉస్మానియా వైద్యశాల

(3)

ఏ వి నరసారెడ్డిగారు

(3 వ సంచిక తరువాయి)

ఈ వ్యాసమునందు ఉస్మానియా వైద్యశాలయందలి తదితర విషయముల గూర్చి వ్రాయవలసి యున్నది. ఇక్కడికి వచ్చునట్టి రోగులు కొన్ని వస్తువుల తప్పక తెచ్చుకొనవలసి యున్నది, ముఖ్యముగా నీళ్ళు త్రాగుటకొక చెంబు, ఒక పాయఖాన లోట, కొన్ని పండ్లపుల్లలు, చేతులు తుడుచుకొనుటకు నొక గుడ్డ పై చెప్పిన వస్తువులు అత్యల్పమైన వైనప్పటికిని వాని యవసరమును గూర్చి వేరుగ తెల్ప నవసరము. నేను వైద్యాలయమునం దుండగా పండ్లతోముక వాసనపట్టియున్న రోగుల నెంతమందినో చూచితిని. దానివలన గలుగు వ్యాధులనుగూర్చి వేరుగ వ్రాయ నవసరము. పైగా భోజనముచేసిన తరువాత తమ చేతులు తుడుచుకొనుటకు బట్టలేక అక్కడి బీమారులు తమకిచ్చియుండు ధోతులతో లేక కమీజులతో ఆచమురుచేతులతుడిచి వాటిని త్వరలోనే వాసనపట్టునట్లుగా చేయుచుండిరి. లేక మరికొందరు రోగులు తమ చేతులు తాము పండుకొను పరుపుబట్టలకు, తుడుచుచుండగా వారితో వార్డు నౌకరులు కొట్లాట లాడుచుండ గూడ నసహ్యముగ నుండెను. ఇంకొక సమాచారమును గూర్చి ముఖ్యముగ చెప్పవలసి యున్నది. ఇక్కడ కొందరు రోగులు 3 లేక 4 నెలలవరకు నుండెదరు. ఇన్ని నెలలు వారుస్నానమేచేయరు. వారు స్నానముచేసిన ఏమి తప్పు లేకపోయినప్పటికిని మూర్ఖతచేతను లేక సోమరితనముచేతను స్నానమేచేయరు. ఇట్లు స్నానము చేయక 4 నెలలవర కుండి వాసనపట్టిన శరీరముగల నొకబీమారిని నేను చూచితిని. వాని విషయమై సిస్టర్ సిరియాక్ తో నేను చెప్పగా ఆమె తక్షణమే తాను స్వయముగ నిలువబడి వానికి స్నానము చేయించెను. ఇటులే అతనిని తరువాత ఆమె బహుశ్రద్ధ తీసుకొని స్నానము జేయించుచుండెనని వేరుగ చెప్పవలయునా? ఇంతియేగాదు ఇట్టి యవివేకులు వైద్యశాలయందే గాక ఇంటికి పోయినప్పుడు గూడ చాలదినముల వరకు స్నానముజేయక తిరిగి అందువలన వేరేవ్యాధుల సంపాదించుకొని వైద్యశాలకు వచ్చినట్టి వారిని మరెందరిని చూచితినని ఆసిస్టరు నాతో బహు విచారముతో తెలిపెను. అప్పుడు అది వారితప్పు కాదనియు వారు విజ్ఞానశూన్యులనియు, అది ఎరిగియుండుటచే చిన్నడాక్టర్లు ముఖ్యముగా ధాత్రిలు ఎక్కువశ్రద్ధ తీసికొని బోధించుచుండవలయుననియు నేను నుడివితిని. యీవిషయమై ఇకముందైనను శ్రద్ధ తీసికొనిరో లేదో ముందు గమనింపవలసి యున్నది.

ఇక వైద్యశాలయందు నొసగు, భోజనము విషయమై వ్రాయవలసియున్నది. ఇక్కడ వారిచ్చు వస్తువుల రెండువిధములుగ భాగించియుందురు. అవసరముగ నీయవలసిన వస్తువులు కొన్ని మరియు రోగి సౌకర్యార్థమై ఇచ్చునట్టివి (Extras) కొన్ని ఇందుగలవు. ఈ భోజనమునకు ఇచ్చువస్తువులు డాక్టర్ల దయమీద ఆధారపడియుండును. ఇప్పుడు నేను భోజన విషయమై వ్రాయుచున్నానని నాకు భోజనము బాగుగ దొరకలేదని చదువరు లూహింపగూడదు. నన్ను ధాత్రీలు డాక్టర్లు తల్లిదండ్రులకన్న ఎక్కువ పరామరికతో విచారించిరి. ఇందులకు వారి ఋణము నేనెప్పుడు తీర్చుకొనగలనో నాకే ఎరుకగాకున్నది. ఐతే ఇప్పుడు నేను సర్వత్రులకు నెట్లు జరుగవలయునో ఆవిషయమును గూర్చి వ్రాయవలసి యున్నది.

ఇక్కడ పెట్టునట్టి భోజనము బీమారీలకు ఏ మాత్రము సరిపోదు. అట్లు సరిపోక విలపించుచుండునట్టి బీమారీల నే నెందరినో చూచి నాయన్నములో నుండి ప్రతిదినము అర్ధమువక్షము కొన్ని రొట్టెముక్కలనైన నిచ్చుచుంటిని. కొన్ని దినములు నాకుగూడ సరిపోవక ఆకలియగుటచె అట్లే నిద్రపోవలసిన గతి పట్టుచుండెను. ఈవిషయమున కారాగారముకూడ ఇంత అన్యాయముగ నుండదనియే నాయభిప్రాయము. ఈ విషయము గూర్చి నేను కొందరి డాక్టర్లతోను కొందరు ధాత్రిలతోగూడ విచారించితిని. వారు పైనుండి తగిన "సప్లయి" (పెట్టుబడి) లేదని చెప్పుచుండిరి. అట్లు సప్లయి జేయువారెవరో కానివారొకదినమున బీమారీలకు అన్నమును పంచుచుండగా, వారి యాత్మనాదముల వినిన ఎంతయో బాగుండెడిది. ఇంక వారిచ్చెడు భోజనముగూర్చి వేరుగ వ్రాయుట నవసరము. వ్యాసవిస్తరభీతిచే నేనెక్కువగ వ్రాయుచుండుకొనలేను కాని ఒక్క మాట మాత్రము వ్రాయవలసియున్నది. వారిచ్చు భోజనము మనుష్యులు తినుటకు పనికిరాదు (It is not fit for human consumption) అని మాత్రము నేను ధారాళముగ చెప్పగలను. కనుకనే ఈభోజనవిషయమై వైద్యశాల అధికారులు త్వరలోనే తగుచర్యను తీసికొనవలయును లేనిచో కలుగుకష్టముల గూర్చి వ్రాయ నవసరము.

ఇంక అక్కడనిచ్చు బట్టలను గూర్చి గూడ వ్రాయవలసియున్నది. వారిచ్చుబట్టలను కట్టుకొనిన చర్చిలుగారొసగిన నామము సార్థక మగును, ఆబట్టలను కట్టుకొనిన మనుష్యులుతప్పక సగము దిగంబరులు (Half na.ed) గానే యుందురు. స్త్రీలకేమైన ఇంతకన్న మంచి దుస్తుల నిచ్చుచున్నారా? యని వారివార్డునకు గూడ వెళ్ళిచూచితిని కాని వారికిగూడ వీరికి ఎంతసామ్యముండెనో అట్లేయుండెను. పురుషులకు నొక ధోతి (అది కట్టుకొనిన మోకాళ్ళవరకుగూడ సరిపోదు) ఒకకుడ్తా (దీనికి జేబిగూడ నుండదు ఇంకొక టోపినిగూడ నిచ్చెదరు. ఇంతకన్న వికారమైన టోపిని నేను భూలోకములో చూచియే ఎరుగను. నేను ఆటోపి ఒక్కదినమైనను పెట్టుకొనగూడదనియే నిశ్చయించుకొనియుంటిని. దైవ కృపచె దానినిధరించికొనుఅవసరముకలుగలేదు. ఇంతకు మిగుల నొకబట్టనుగూడ నివ్వరు. ఈబట్టలుగూడ సరిగా దొరకవు. అమ్మ తాను పెట్టదు. బయటివారిని పెట్టనీయదన్నట్లు వారు సరియైన బట్టలనివ్వరు. బయటనుండి ఎంతశ్రేష్ఠమైన బట్టలుగాని తెచ్చి కట్టుకొననీయరు. ఈబట్టల విషయమైగూడ నెంతయో శ్రద్ధ తీసికొనవలసి యున్నది. లేనిచో వార్డు నౌకరులకు లంచములు ఇంక బాగుగ దొరకును. ఏలనన వారికి ఎవరు బాగుగ లంచమునిచ్చిన వారికి బట్టల నుంచివానివిచ్చెదరని చెప్పిన ఇందేమి ఆశ్చర్యమున్నది. కాబట్టి ఈ విషయమైగూడ వైద్యశాల అధికారులు తగుశ్రద్ధను తీసికొనియెదరని నమ్ముచున్నాము.

ఇంక ఇక్కడి పరిశుభ్రతను గూర్చి గూడ కొంత వ్రాయవలసియున్నది. ఇక్కడి పరిశుభ్రత ముఖ్యముగ వార్డునౌకర్లు (Ward boy) మెహతర్ల వీరిమీదనే ఆధారపడియుండును. పాపము యీ వార్డునౌకర్లను గూర్చి కొంత వ్రాయవలసియున్నది. వీరుజేయు కష్టము బహు జాలికలిగించునదై యున్నది. వారు ప్రొద్దున 7 గంటలు మొదలుకొని సాయంత్రము 7 గంటలవరకు పనిచేయవలసియుందురు. పాపము ఇంతకష్టము జేయువారికి దొరకు వేతనము నెలకు 12 రూప్యములు మాత్రమే. వీరి జీతమును తప్పక ఎక్కువ జేయవలసి యున్నదని వేరుగ చెప్పవలయునా? వీరి జీతము లెక్కువజేసిన వార్డులో పని బాగుగ జరుగును. పైగా వార్డులలో తీసికొనునట్టి లంచములుగూడ చాలవరకు తగ్గిపోవును. ఇంతియేగాక వీరి సంఖ్యగూడ చాల తక్కువయన్న నేవిధమైన అతిశయోక్తి యుండదు. నేనున్న వార్డునందు సుమారు 40 మంది బీమారీలుండిరి. వారికొరకు 3 వార్డు నౌకర్లు ఒక మెహతరు ఉండును. వారిలో ఎవ్వరు రాకపోయినను ఆదినము బహుకష్టములకులోనుగావలసి యుండెను. ఒకరాత్రి నైటువార్డు నౌకరు మెహతరు రాలేదు. ఆదినము బీమారీలశ్రమ దేవునికెరుక. ఈ విషయమును రాత్రి అధికారి (Night Su perintendent) నర్సు (Mother) తో నేను చెప్పితిని. ఆమె యిందులకు చాలవిచారపడి పనిచేయవలయును వైద్యాలయమునందు మిగుల నౌకర్లు (Spare hands) లేనికారణమున ఎట్లో యీరాత్రి గడపవలయునని తెల్పిరి. యిట్టివి తరుచుగనే జరుగుచుండును. కాబట్టి యీవిషయమైగూడ వైద్యాలయపు అధికారులు చాలశ్రద్ధ తీసికొనవలసి యున్నది.

ఇక వైద్యాలయమునకు వచ్చిన రోగులు గూడ పరిశుభ్రతనుగూర్చి కొంతశ్రద్ధ తీసికొనవలసి యున్నది. లేనిచో వార్డునౌకర్లు ఎంతకష్టపడినను నిష్ఫలమగుచుండును. కొందరు బీమారీలు యీ విషయమై చాల సోమరితనముజూపి వారు పండుకొనిన బట్టలనే మైలచేసివేయుచుండిరి. ఇట్టి సంగతు లెప్పటికిని జరుగకుండ బీమారీలు తప్పక వార్డుశుభ్రతకు ఏలాటిలోపములేక మెలగుచుండవలయును. అట్లుమీరు సోమరితనము నేల జూపెదరని ప్రశ్నించితిని. నాకు యీవిషయమై మాకు ఏమియు తెలియదని యొప్పుకొనిరి. ఇట్టి విషయములను ఏలాటి అశ్రద్ధతో చూడక వచ్చిన బీమారీలకు తక్షణమే బోధచేయుచుండిన ఎంతయో బాగుండెడిది.

ఇంకొకవిషయమై వ్రాయవలసి యున్నది. వైద్యశాలయందలి బీమారీలు ఎట్లుమెలగవలయునో ఆనిబంధనల కొంచెము అచ్చొత్తించి వచ్చిన బీమారీలు చదువుకొనగలిగినట్టి వారైన వారిని అవిచదువుకొనుడని తరువాత ఆపుస్తకములతీసికొనిన యంతయో బాగుండెడిది. నాకుగూడ ఆనిబంధనలగూర్చి తెలియక ఏదిచేసినతప్పో లేక ఏదిచేసిన యొపరేమందురో యని చాల భయము గలుగుచుండెను. అట్టినిబంధనల పుస్తకములుండియే తీరవలయునని నాయభిప్రాయము. లేనిచో ధా

త్రిలేమాట చెప్పిన అదియే నిబంధనమగుచుండు ను. అందుచే వారియధికారము నిరంకుశమగు నేమోయని గూడనాకు కొన్నిసమయములందు తోచుచుండెను. కాబట్టి అట్టి పుస్తకముల త్వర రలోనేఅన్ని దేశీయభాషలయందునుఅచ్చొత్తించె దరని నమ్ముచున్నాము.

డాక్టరు జబ్బారుగారి కరుణచే వైద్యాలయ మందలి ఛాయాచిత్రశాఖ(xray Department) గూడ చూడగలిగితిని అక్కడనుండు వేరువస్తువు ల గూర్చిగూడ యడిగి తెలిసికొంటిని యీ శాఖ యొక్క సామాను యీవైద్యశాలకు తగినంతలే దనియే అక్కడివారి యభిప్రాయము. త్వరలోనే అక్కడిసామాను నభివృద్ధిని జేయుదురని నమ్ము చున్నాను.ఇక్కడిడాక్టర్లుఏమాత్రము అశ్రద్ధ చూపి న నెంతయో నష్టముకలుగును. ఇట్లు కొన్నిప ర్యాయములు ఛాయచిత్రములు తీసుకొనుటలో చాల అశ్రద్ధను చూపిరని నావద్దకు కొన్ని ఫిర్యా యతులుగూడ వచ్చియుండెను. వాటినన్నిటిగూ ర్చి ఇక్కడ వ్రాయదలచుకొనలేదు. పైన ఇక్క డ పనిచేయు నొకచిన్నడాక్టరు ముక్కోపియై దు ర్భాషలు మాట్లాడుచుండిగా నేను చెవులారవిం టిని వీటినన్నిటను సవరించుటకు డాక్టరు జబ్బా రుగారే తగియున్నారు. కాబట్టి తనశాఖను త్వ రలో అదర్శనీయమైనట్టి దానిగా జేయుదురని ఆ శించుచున్నాము.

మా వైద్యాలయములోనుండు ఇతరశాఖ లనుగూర్చి యంత వ్రాయనవసరము. కాని నా వ్యాసముల నింతటితో వ్రాయుట నిలిపివేసినప్ప టికిని మళ్లి వైద్యాలయమును చూచుటకు ఇంక పుడైన ప్రాప్తి సంభవించిన అప్పు లోపల జరిగిన మార్పులగూర్చి తెప్పక వ్రాయనెంచి యున్నా ను. మనము ఎన్నివ్రాసిన ఏమిప్రయోజనము? వైద్యాలయపు అధికారులు బీమారీలమీద కరు ణించి బహుశ్రద్ధను తీసికొనవలసి యున్నది!!!

ఇంకకొన్ని సౌకర్యములగూర్చిగూడ వ్రాయ కతప్పదు. మొట్టమొదటివేదన:—ఈవైద్యాలయ మునకు తప్పక నొక గ్రంథాలయముండినయే తీర వలయును. ఆగ్రంథముల బీమారీలు చదువగలుగు స్థితిలో నున్నవారికి ఇచ్చుచుండవలయును. అట్లు చదువు నస్థితిలో యుండియు ప్రొద్దుపోక ఊర [illegible] వద్ద వృథాకాలము పుచ్చుటకై యవస్థ [illegible] యుం డిన యంత బాగుండెడిదోయని పరి[illegible]చుచుం [illegible] చూచి నేనుగూడ నాకు విరామము క లిగినప్పుడెల్లను వారియొద్దకుపోయి నాకు తెలిసి వి షయములగూర్చి చెప్పుచుం[illegible] చదువ [illegible] పుస్తకములుండిన [illegible] ఉపయోగ ము [illegible]గూర్చి వేరుగ వ్రాయవలయునా?

ఇప్పుడు రేడియో (Radio) ప్రపంచమునంద యు వ్యాపించియుండగా [illegible] యినుంచి[illegible]మోగాని అది మా వైద్యాలయమునందు కనబడదు. పా శ్చాత్యదేశములందు అన్ని వైద్యాలయములయందు [illegible] పెట్టబడియుండి [illegible] [illegible] వినియోగించుదురు. కాని [illegible] శ్రద్ధయేమున [illegible]. కనుక బీమారీల [illegible] రేడియో, తంబిరేకయే పాటలు వినబడునట్లు [illegible] [illegible] శీఘ్రకాలములో మా వైద్యాలయమునందు [illegible] ఏర్పాటు [illegible] ని ఆశించుచున్నాము.

మా వైద్యాలయ [illegible] ముందు [illegible] [illegible] వారికి [illegible]

దు. దీర్ఘదృష్టితో ఇప్పుడు. సర్వాధికారియగు నార్ మన్ వాకరుగారు ఆరస్తాని అపివేసి ఆతోట నుగూడ వైద్యాలయములోనికి కలుపుకొన వల యునని యొకపన్నుగడను సర్కారువారి ముంద ర పెట్టియున్నారని నాకు తెలిసినది. ఇదిచాల శ్రే ష్ఠమైన పన్నుగడ యీరస్తావలన బీమారీలకు తె నిపోని శబ్దము (Disturbance) కలుగుచుండును. పైగా ఆతోటను వైద్యాలయములోనికి కలుపు కొనిన బీమారీలకు అందుతిరుగుటకు చాల సౌక ర్యముగా నుండును. కాబట్టి ఇట్టి పన్నుగడ త్వర లోనే కార్యరూపమును దాల్చి బీమారీల సౌక ర్యములు అభివృద్ధియగునని ఆశయించుచు న్నాము.

ఇంకను వైద్యాలయముల గూర్చి మరెంత యో వ్రాయవలసి యున్నది. ఇప్పుడు వ్రాసిన వన్నియు కేవలమునొకఉస్మానియా వైద్యశా లనుగూర్చి వ్రాసినవిషయములు. ఇంకజిల్లాలయం దున్ను తాలూకాలయందును యున్నట్టి వైద్యాల యములెట్టి స్థితిలోనున్నవో వేరుగ చెప్పవలయు నా? నాకు ఆంధ్రజన సంఘమువారి సహాయమున ఇట్టి వైద్యాలయమును జూచుటకు ప్రాప్తిలభించె ను. అయితే ఇట్టివైద్యాలయములను గూర్చి స్థా నికులు వ్రాసిన చాలబాగుండునని నేను వ్రాయ లేదు. ఇంకనైనను ఇట్టి ప్రజలకు సేవజేయుటకై సర్కారువారిచే కట్టబడిన సంస్థలనుగూర్చి స్థాని కులు ఏలాటిభీతియును జెందక నిష్పక్షపాతబుద్ధి తో వ్రాసెదరని నమ్ముచున్నాను. ఇంతటితో ఇట్టి విషయములగూర్చి గోలకొండ పత్రికకు ఎ క్కువవ్యాసములు వచ్చునని యూహించుచు నా వ్యాసములను సమాప్తి జేయుచున్నాను.

‹‹సంపూర్ణం››

CASTOPHENE REGD

మలబద్ధము, తోటకూరను, కడుపునొప్పి [illegible]

[illegible]

[illegible] కాస్టోఫీన్ [illegible]

కాస్టోఫీన్ మానుఫాక్చరింగ్ కంపెని [౪౦౫ యా]

పోస్టుబాక్సు నం. [illegible]

అన్నపూర్ణ కంపెని హైదరాబాదు, దక్కన్

Castophene O Manufacturing Co

[illegible] No. 83 KARACI

ఆంధ్రదేశము

ఏలూరు

‹‹ఢంకా›› అను కాంగ్రెసు పత్రిక వెలువడుట

నిన్న ప్రొద్దున బజారులో ‹‹ఢంకా›› అను పత్రిక విశేషముగా వ్యాపింప జేయబడెను. దాని మీద ‹‹ప్రతి బుధ, శనివారము వెలువడును. ‹‹కాంగ్రెసు ప్రచురణ సంఘముచే ప్రచురించ బడియె›› అని వ్రాయబడి యున్నది.

నిన్న అది వెలువడుటచే కాబోలు, ఈరో జున పోలీసువారు రెండు ఇండ్లకు సోదాచూచిరి. హఠాత్తుగా ప్రొద్దున ౧౦ గంటలకు పోలీసు ఇన స్పెక్టరు, సర్కిలు ఇనస్పెక్టరు ఒక బస్సునిండ కానిస్టేబిల్సు హఠాత్తుగా వచ్చి గుండు రామ య్యగారి ఇంటిని ముట్టడివేసిరి. కాని యజమా నలు లేకపోవుటచే వారు వచ్చువరకును ఆగిఅటు పిమ్మట ఆఇంటిని ప్రక్కఇంటిని రమారమి [illegible] డుగంటల కాలము సోదా చూచిరి. గాని ఏమి యు దొరకలేదు. మొదట ఆఇండ్లలోని స్త్రీలను బయటికి వెళ్లిపొమ్మని ఆజ్ఞాపించిరి, గాని వార ట్లుచేయలేదు. సోదాలో బియ్యపు బస్తాలు విస్త రాకట్టలు చిట్టగంపలు వగైరాలన్నియు కూడ వెదకిరి.

వినుకొండ

వినుకొండలో మొహరం పండుగ దినముల లో హిందూ మేళములు వాయించుటకు వీలులే దని ప్రభుత్వమువారు ఈ సంవత్సరం వుత్తరువు జేసియున్న మీదట ౧౫=౯=౩౨ తేదీన శ్రీ కన్యకాపరమేశ్వరి జన్మదిన మహోత్సవ మగుట చే వైశ్యులును మరికొందఱుహిందువులును తమ తమ హిందూ దేవాలయములలో ఉత్సవములు జరుపుచు మేళతాళము ప్రయోగించిరి. ఈ కల హములు జరుగకుండున ట్లేర్పాటు గావించుటకు సుమారు ౨౦ మంది రిజర్వు పోలీసులు సబ్ఇ న్స్పెక్టరు సర్కిల్ఇన్స్పెక్టరు తహశీలుదారు శ్రీ డిప్యూటీ కలెక్టరు మున్నగువారు తగువిధమున ప్రయత్నించిరి. హిందువులు చట్టవిరుద్ధములగు ఉత్సవములు జరుపుటకు పూనుకొని ప్రారంభించు టచే రంగావఝల లక్ష్మీనారాయణ పంతులు నేను వెంకటస్వామి కొత్తమాసు వెంకయ్య నేరె ళ్లవాసు దూదేకుల కమాల్ దూదేకుల లాల్ సాహెబు ముద్దపాటి రామకృష్ణయ్య గార్లను ౧౦౮ క్రింద అరెస్టుచేసిరి. జామీనుమీద విడు దలచేసిరి, హిందువుల మహోత్సవములు ఆపి వేసిరి. మొహరం యెప్పటియట్లే చక్కగా జరి గెను. ౧౫=౯=౩౨ తేదీన సిరస్తా మేజిస్ట్రేటువద్ద విచారణ జరుగునని తెలియుచున్నది.

‹‹సమదర్శిని››

ప్రకటన

యం. ఆర్. సిద్ధరామయ్య యఫ్. ఆర్ హెచ్. యస్ (లండన్) హార్టికల్చరల్ సర్వే ఆఫీసరు మ॥ ఘ॥ నిజాము వ్యయశాఖ హైద్రాబాదు [దక్కను]

౧౯౩౨ జూన్ (అమర్దాదు) హైద్రాబాదులో ఫలముల సర్వేముగిసిన తర్వాత ౧౫ రెసిడెన్సీరోడు, హెడ్ పోలీసుస్టేషన్ వద్ద పాయిగీరుహార్టికల్చరల్ వ్యాపారమును మరల ప్రారంభించి, తోటపనుల నిమిత్తమై యితరులిచ్చు సలహాలను పొందుచు, ప్రకృతి అలంకారమునకు తగిన తోటల నిర్మించుచు, జాగ్రత్త పరిశీలించి నటువంటి కూరగాయలు, పుష్పముల విత్తనము, మొక్కలు మొదలగువాటితో నుండును. క్యాటలాగును నుచితముగ పొందవచ్చును. ౧ మే ౧౯౩౨

ఎంపైరు ఆఫ్ ఇండియా లైఫు అస్యూరెన్సు కంపెనీ లిమిటెడు

స్థాపితము ౧౮౯౭ సం

బోనసు సంవత్సరము — బోనసు సంవత్సరము

ఎంపైరు లోని పాలసీ వలన చాల లాభముగలదు స్వల్ప ప్రీమియములు, అధిక స్థితిబాగుగనున్న కొత్త "కుటుంబ రక్షణార్థపు" పాలిసీ యీ కంపెనీనుండి యేర్పాటు అయినది దీనివలన లాభ మేమనగ ఆ నిర్ణీత కాలములోపల మరణము సంభవించిన

౧. తక్షణమే అట్టివారి వితంతువునకుగాని, కొడుకులేక దాయం మొత్తానికి గాని భీమాఅయిన మొత్తములో నొకభాగమున్న జమాఅయిన బోనసున్న యియ్యబడును.

౨. ప్రతి సంవత్సరము గ్యారంటీ అయిన ఆదాయము తక్కిన నిర్ణీతకాలమునకు గాను ప్రతి మాసమున్ను కొంతకొంత యియ్యబడును.

౩. నిర్ణయకాలము దాటినతర్వాత నిలువ మొత్తము ఇచ్చివేయబడును.

లేక

(ఇ) నిర్ణీతకాలము తర్వాత మరణము సంభవించిన భీమాఅయిన మొత్తమున్ను జమాఅయిన బోనసున్ను చెల్లింపబడును.

కావలసినవారు మాకు దరఖాస్తు పంపిన దీని సంబంధమగు లఘుపుస్తక ముచితముగా పంపబడును

హెడ్ ఆఫీసు	అల్లమ్ బహూచా
ఎంపైర్ ఆఫు ఇండియా బిల్డింగు	అండ్ కో
బొంబాయి	మే నే జ ర్లు.

స్వదేశీ స్టేషనరి కావలయునా?

అన్నిరకముల స్వదేశీ కాగితములును, స్టార్ అచ్చు ఇంకీయు చెప్పట్లను ప్రింటింగు ఇంకులు మావద్ద యెల్లప్పుడు తాకులలో నుండును వ్యాపారస్థులకు మా ప్రస్తకములో కేర్ల అచ్చొత్తించి యిచ్చెదము పాఠకులు ఉండి తెలుగు సందేశమ్ము అర్డరు జాగ్రత్తగా విచారించెదము ఉత్తర ప్రత్యుత్తరము ఇంగ్లీషులో జరుపవలెను

ది దక్కన్ కొమ్మర్షియల్ కో
(స్వదేశీ సు స్టేషను ఏజంట్లు)
గౌలిగూడ, హైదరాబాదు.

కొలంబియన్ ప్రెస్

మావద్ద కొలంబియా ప్రెస్ విక్రయమునకు సిద్ధముగానున్నది. మంచి స్థితిలో నున్నది. చిన్నముద్రాక్షరముల కుపయోగపడును. వెల మున్నగు వివరములకై దిగువ వారికి వ్రాయుడు.

మేనేజరు
గోలకొండ ప్రెస్
౧౫౫౫ తూపుబజారు
హైదరాబాదు

REG No N 45

Reg No. M. 2485

గోలకొండ పత్రిక

తూపుబజారు హైదరాబాదు దక్కన్.

సంవత్సరము చందా

	రు. ౭—౦—౦
అర్ధ ,,	౩—౧౨—౦
విడి పత్రిక	౦—౧—౬

Printed and Published by G. Rama krishna Reddy at the Golconda power Press, Hyderabad and Edited by K. Balakrishna Reddy